రాజధాని గ్రామాల అభివృద్ధే లక్ష్యం

● అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి అభివృద్ధి ● సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు



వెంకటపాలెం రైతులతో మాట్లాడుతున్న సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు

తుళ్లూరు, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): అమరావతిలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేలా డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని, గ్రామాల్లో సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు తెలిపారు. అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసే లక్ష్యంతో సీఆర్డీఏ పనిచేస్తుందని అన్నారు. శనివారం రాజధాని ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణలో స్వర్ణాంధ్ర -2047 సంకల్పంలో భాగంగా వెలగపూడిలో పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులతో కలిసి నిర్వహించిన స్వచ్ఛ భారత్ మిషన్‌లో పాల్గొన్నారు. పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర' కార్యక్రమం ద్వారా ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం అనే థీమ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలను ఎంపిక చేసిందన్నారు. దీనిలో భాగంగానే రాజధాని గ్రామాల్లో తడి చెత్త, పొడిచెత్త సేకరణ, చెత్తను డంప్ చేస్తున్న విధానం గురించి గ్రామస్తులకు వివరించారు. సిటీస్ ప్రాజెక్ట్ కింద అమరావతిలో నిర్మించిన భవనాలను ముఖ్యమంత్రి చేతులు మీదగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, అందులో భాగంగా నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. సిటీస్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాలు, ఈ-హెల్త్ కేంద్రాలు, పాఠశాలల్లో కార్యక్రమాలు ప్రారంభమయ్యేలా చూసుకోవాలన్నారు. అలాగే వీటిలో పనిచేసే సిబ్బంది నియామకాలలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులను కమిషనర్ స్వయంగా పర్యవేక్షించి ఆయా పనులు చేపట్టిన నిర్మాణ సంస్థల ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. మే 2న ప్రధాని పర్యటనకు సంబంధించిన సన్నాహాలను పరిశీలించారు. మందడంలోని టిడ్కో గృహ సముదాయాలు, మల్కాపురం, రాయపూడి, తుళ్లూరు ప్రాంతాలను సందర్శించారు. అలాగే అమరావతిలో జరుగుతున్న నిర్మాణపనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం రైతులు, అధికారులతో కలిసి రాజధాని అభివృద్ధి పనుల పురోగతి, గ్రామస్తులు వెల్లడించిన పలు సమస్యలపై చర్చించారు. అమరావతి అభివృద్ధి, స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనలో అందూ భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. సీఆర్డీఏ లోని వివిధ విభాగాల అధికారులు, స్థానిక నాయకులు, రైతులు, రాజధాని ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్‌అండ్‌టీ సంస్థకు ఎల్‌వోఏ అందజేత



ఎల్‌అండ్‌టీ సంస్థ ప్రతినిధులకు ఎల్‌వోఏ అందజేస్తున్న సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు

విజయవాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రాజధాని నిర్మాణంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసీ)లో శాసనసభ భవన నిర్మాణ పనులను దక్కించుకున్న ఎల్ అండ్ టీ సంస్థకు శనివారం నగరంలోని ప్రధాన కార్యాలయంలో సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు లెటర్ ఆఫ్ అవార్డు(ఎల్వోఏ) అందజేశారు. ఎల్ అండ్ టీ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ వి.మణికందన్, ప్రాజెక్టు మేనేజర్ ఎల్.ప్రభాకర్ ఎల్వోయేను అందుకున్నారు. అమరావతిలో నిర్మిస్తున్న శాసన సభ భవనానికి సంబంధించి రూ.617.33 కోట్ల విలువ చేసే పనులకు ఎల్ అండ్ టీ సంస్థ ఎల్1గా నిలిచింది. ఈఎన్‌సీ ఆర్.గోపాలకృష్ణ రెడ్డి, సీఆర్డీఏ హౌసింగ్- బిల్డింగ్స్ విభాగ చీఫ్ ఇంజినీర్ జీవీ పళ్లంరాజు పాల్గొన్నారు.

ప్రజా సంరక్షణకు ధైర్యంగా

విధులు నిర్వహించాలి

మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

పోక్సో, సైబర్ నేరాలు, సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక దృష్టి

రేంజ్ సమీక్షలో పోలీసులకు హోంమంత్రి వంగలపూడి అనిత సూచనలు

గుంటూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రజా రక్షణకు ధైర్యంగా విధులు నిర్వహించాలని హోం మంత్రి వంగలపూడి అనిత పోలీస్ అధికారులకు సూచించారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రేంజ్ నేర సమీక్ష నిర్వహించారు. ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఆధ్వర్యంలో జరిగిన ఈ నేర సమీక్షకు గుంటూరు రేంజ్ పరిధిలోని ఆయా జిల్లాల ఎస్పీలు సతీష్‌కుమార్ (గుంటూరు), తుషార్‌డూడీ (బాపట్ల), కె శ్రీనివాసరావు (పల్నాడు), ఏఆర్ దామోదర్(ప్రకాశం), అదనపు ఎస్పీలు, డీఎస్పీలు పాల్గొన్నారు. అనారోగ్య కారణాలతో



సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న హోం మంత్రి అనిత

నెల్లూరు ఎస్పీ కృష్ణకాంత్ సమావేశానికి రాలేదు. ఈ సందర్భంగా మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసులు, సైబర్ నేరాలు, రౌడీషీటర్‌ల ఆగడాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల నివారణ తదితర అంశాలపై హోంమంత్రి అనిత అధికారులకు దిశానిర్దేశం. ప్రతి పోలీస్‌స్టేషన్‌లో మహిళా సహాయత కేంద్రాలను ఏర్పాటు చేసి, సఖీ వన్ స్టాప్ కేంద్రాలను బలపరచి, మహిళల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో ఒక సైబర్ పోలీస్ స్టేషన్, రీహాబిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు హోం మంత్రి తెలిపారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో గుంటూరు రేంజ్ ఐజీ త్రిపాఠి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులతో అంతర్గత సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలకు సంబంధించి కేసుల దర్యాప్తులో పురోగతి, నేరాల నియంత్రణకు అవలంబిస్తున్న విధివిధానాలపై సమీక్షించారు. పల్నాడులోని ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ఫ్యాక్షన్ గ్రామాల్లో భరోసా కల్పించేందుకు చర్యలు : పల్నాడు ఎస్పీ శ్రీనివాసరావు

పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ "మీతో - మేము" అనే కార్యక్రమాన్ని చేపట్టి దాని ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా "డిజిటల్ భారీ కేడింగ్" అనే విధానంతో రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వాహనాల వివరాలను సేకరించి చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అక్కడక్కడ కొన్ని ఫ్యాక్షన్ గొడవలు ఉన్న గ్రామాల్లో బాధితులకు భరోసా కల్పించేందుకు క్షేత్రస్థాయిలో పోలీసు అధికారులు పర్యటించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేస్తున్నాం అని తెలిపారు. ఇందుకు గాను 40 గ్రామాల్లో ఫ్యాక్షన్ మాలాలు ఉన్నట్లు గుర్తించి ముందు జాగ్రత చర్యలు తీసుకుంటున్నామన్నారు.

సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి: తుషార్ డూడీ, బాపట్ల ఎస్పీ

సైబర్ నేరాల ఛేదనలో బాపట్ల జిల్లా పోలీసులు విశేష కృషి చేస్తున్నాం. డిజిటల్ అరెస్టులో బాధితులకు న్యాయం చేశాం. సముద్ర తీర ప్రాంతాల్లో డ్రోన్ వినియోగం ద్వారా నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాం. ఇందుకు స్థానిక యువకులకు శిక్షణ ఇస్తున్నాం. సోషల్ మీడియాలో అసభ్యకర వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం.

మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి: సతీష్‌కుమార్, గుంటూరు ఎస్పీ

చిన్నారులపై నేరాలకు సంబంధించి ప్రత్యేకమైన దృష్టి సారించాం. ఎక్కువ నేరాలు నమోదువుతున్న పోలీస్ స్టేషన్‌లలో ప్రణాళికతో విజిబుల్ పోలీసింగ్, గస్తీ నిర్వహణను బలోపేతం చేస్తున్నాం. వారధి (పల్లె నిద్ర) కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు సైబర్ నేరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. మహిళా ...మీ కోసమనే కార్యక్రమం ద్వారా రాత్రిళ్లు ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళల రక్షణకు కృషి చేస్తున్నాం. పలు కీలక కేసులను ఛేదించాం.

మహిళలపై నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు: దామోదర్, ప్రకాశం ఎస్పీ

మహిళలపై నేరాల నియంత్రణకు పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. వాటిలో మహిళా పోలీసులను, పాఠశాల ఉపాధ్యాయులను భాగస్వాములు చేస్తున్నాం. మహిళ స్వీయ రక్షణ కార్యక్రమాలను ప్రతి పాఠశాలలో నిర్వహిస్తున్నాం. పోలీస్ కుటుంబాల సంక్షేమం దృష్ట్యా మెడికల్ క్యాంపులు ప్రత్యేకంగా మహిళల కోసం నిర్వహిస్తున్నాం. ఉమెన్ హెల్ప్ డెస్క్, శక్తి టీంల ద్వారా మహిళల భద్రతకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నాం. డ్రోన్ కెమెరాల సాయంతో జిల్లా వ్యాప్తంగా పటిష్ఠమైన భద్రత ఏర్పాటు చేశాం.

శ్రీబగళాముఖి సేవలో విజిలెన్స్ ఈడీ

పిట్టలవానిపాలెం,ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీబగళాముఖి దేవస్థానానికి శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఎల్.వి.రమణమూర్తి సతీసమేతంగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారని ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి తెలిపారు. ఈసందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తొలుత చందోలు శాస్త్రి స్వగృహానికి



విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రమణమూర్తి దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ కార్యనిర్వాహణాధికారి నరసింహమూర్తి

ఆయన వెళ్లారు. దేవస్థానం తరపున వేద ఆశీర్వచనం అందజేసి ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసినట్లు నరసింహమూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్, రామేశ్వరంలకు ప్రత్యేక రైళ్లు

గుంటూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా సికింద్రాబాద్, రామేశ్వరంలకు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఏ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంబరు. 07695 సికింద్రాబాద్- రామేశ్వరం ప్రత్యేక రైలు ఈనెల 23, 30(బుధవారం) తేదీల్లో రాత్రి 9.10కి బయలుదేరి అర్ధరాత్రి దాటాక 1.50కి గుంటూరు, గురువారం అర్ధరాత్రి దాటాక 12.16కి రామేశ్వరం చేరుకొం టుంది. నంబరు. 07696 రామేశ్వరం-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు ఈ నెల 25, మే 2న ప్రతీ శుక్రవారం ఉదయం 9.10కి బయలుదేరి శనివారం వేకువజామున 5.10కి గుం టూరు, 5.54కి సత్తెనపల్లి, మధ్యాహ్నం 12.50కి సికింద్రాబాద్ చేరుకొంటుందన్నారు. ఈ రై లు గత వారం వరకు రామనాథపురం వరకే ప్రయాణిస్తున్నదని, ఇటీవలే ప్రధాని మోదీ రామేశ్వరంకు రైలు వంతెన ప్రారంభించినందున గతంలో వలే అక్కడికి పొడిగించడం జరిగిందన్నారు.

టన్ను ఇసుక రూ. 215 మాత్రమే

● లింగాయపాలెం స్టాక్ పాయింట్‌లో పొందవచ్చు

● మైనింగ్ ఇన్‌చార్జి అధికారి వీ నాగిని

గుంటూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదిలో నుంచి వెలికి తీసిన ఇసుకని లింగాయపాలెం స్టాక్ పాయింట్‌కు తరలించడం జరిగిందని జిల్లా మైనింగ్ ఇన్‌ఛార్జ్ అధికారి వీ నాగిని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భవన నిర్మాణాలకు ఇసుక అవసరమైన ప్రజలు ఆ స్టాక్‌పాయింట్‌కు వెళ్లి నాణ్యమైన ఇసుకని పొందవచ్చని సూచించారు. టన్నుకు రూ. 215 ఇసుక ఎక్స్‌కవేషన్, లోడింగ్ ఛార్జీలు చెల్లించి తీసుకెళ్ల వచ్చన్నారు. గుంటూరు జిల్లా వినియోగదారులు మాత్రమే ఏపీ శ్యాండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ఇసుకని పొందవచ్చని తెలిపారు.

సందేశాత్మకంగా నాటికలు

● కళాకారులకు జ్ఞాపికలు అందజేసిన ఎమ్మెల్యే బూర్ల ● రంగస్థల నటీమణి మోపర్తి రత్నకుమారికి పురస్కారం



జనరల్ భోగి నాటికలోని సన్నివేశం



నటులకు జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

పెదనందిపాడు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి సౌజన్యంతో లావు వెంకటేశ్వర్లు, కల్లూరి నాగేశ్వరరావు కళాపరిషత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వరగానిలో పోపూరి ఝాన్సీ లక్ష్మీ కళాప్రాంగణంలో రెండో రోజు శనివారం రాత్రి కూడా నాటిక పోటీలు కొనసాగాయి. రంగస్థల నటీమణి మోపర్తి రత్నకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఓడలో, విమానంలో ప్రయాణం చేయని వారు కూడా రైలులో ప్రయాణం చేస్తారని, ప్రయాణంలో ప్రాణాలు కోల్పోతే వారికి మద్దతుగా నిలుద్దామని తెలియచేస్తూ శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరి వారి జనరల్ బోగీలు అనే నాటిక కళాభిమానులను అలరించింది. వృద్ధాప్యం తల్లిదండ్రులకు మలిదశలోనే బాల్యం అవుతుందని తెలియచేస్తూ సౌజన్య కళాస్రవంతి ఉత్తరాంధ్ర వారి దేవరాగం నాటిక ఆకట్టుకుంది. నాగరికత సృష్టించిన గజిబిజి గందరగోళంలో చిక్కుకుపోయిన కోడలు తనని రక్షించి బంధాల విలువలను తెలియచేసిన అత్త, కాలం ఋతువులో భద్రంగా ఉన్నట్లే మనిషి బంధాల మధ్య హాయిగా రక్షణతో ఉంటుందని తెలియచేస్తూ కళానికేతన్, వీరన్నపాలెం వారి ఋతువులేని కాలం నాటిక ప్రజలను అలరించింది. తల్లి తనకు పుట్టబోయే బిడ్డ అన్నదాతను చేస్తానని తెలియచేస్తూ మద్దుకూరి ఆర్ట్స్ చిలకలూరిపేట వారు మా ఇంట్లో మహాభారతం నాటిక ప్రేక్షకుల కళ్లలో కన్నీరు తెచ్చే విధంగా సాగింది. ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కళకారులకు జ్ఞాపికలు అందజేశారు. రంగస్థల నటీమణి మోపర్తి రత్నకుమారికి మహిళా చైతన్య పురస్కారం అందచేశారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా నుసుము నాగభూషణం, మానాపురం సత్యనారాయణ, కూచి రామాంజనేయులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర నాటిక కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి అన్నమనేని ప్రసాదు, ఆంధ్రప్రదేశ్ నాటిక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, నాటక పరిషత్తుల సమాఖ్య అధ్యక్షుడు బుద్దాల వెంకటరామారావు, వేదిక చైర్మన్ ముత్తవరపు సురేష్‌బాబు, కళాపరిషత్ గౌరవాధ్యక్షులు, అధ్యక్ష కార్యదర్శులు ముద్దన రాఘవయ్య, పోపూరి నాగేశ్వరరావు, చెరుకూరి సాంబశివరావు, చెన్నుపాటి శివనాగేశ్వరరావు, కొల్లా శ్రీనివాసరావు, జరుగుల రామారావు, పోపూరి శివరామప్రసాద్, చెన్నుపాటి సురేంద్రనాథ్, బండారు రాంబాబు, కొల్లిపర ఉమ, పెంట్యాల శ్రీధర్, జంపని హనుమంతరావు, గొల్లపూడి శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అకుంఠిత దీక్షతో అత్యుత్తమ ర్యాంకులు

● జేఈఈ మెయిన్స్ ర్యాంకర్స్ మనోగతం

అది జాతీయస్థాయిలో జరిగే ప్రవేశ పరీక్ష.. లక్షల మంది విద్యార్థులు హాజరవుతారు. అర మార్కు తేడాతో ర్యాంకు లక్షల్లోకి వెళ్లిపోతుంది. అకుంఠిత దీక్ష, పట్టుదల, ప్రణాళికతో జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. వివిధ కేటగిరీల్లో ర్యాంకులు సాధించిన కొంతమంది విద్యార్థులను ఆంధ్రజ్యోతి పలకరించింది. ఆ విద్యార్థుల మనోగతం వారి మాటల్లోనే..

-గుంటూరు(విద్య), ఆంధ్రజ్యోతి

ఐఐటీలో ఈసీఈ సీటు లక్ష్యం: గుత్తికొండ సాయిమనోజ్ఞ

జేఈఈ అడ్వాన్స్‌లో మెరుగైన ర్యాంకు సాధించి, అత్యుత్తమ ఐఐటీలో ఈసీఈలో సీటు సాధించడమే లక్ష్యమని ఓపెన్ క్యాటగిరిలో 18వ ర్యాంకర్ సాయిమనోజ్ఞ వెల్లడించింది. ఒక ప్రణాళిక ప్రకారం రోజుకు 12 గంటలకు పైగా చదివి పరీక్షకు సిద్ధం అయినట్లు తెలిపింది. కళాశాల అధ్యాపకులు ఇచ్చిన మార్గదర్శకాలు పాటిస్తూ లక్ష్యం కోసం కృషి చేసినట్లు తెలిపారు. పదవ తరగతిలో 588, ఇంటర్‌లో 987 మార్కులు సాధించినట్లు వెల్లడించింది. ఆమె తల్లి పద్మజ ప్రైవేటు ఆస్పత్రిలో ఏవోగా పనిచేస్తుండగా, తండ్రి ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.



బాంబే ఐఐటీలో సీటు సాధిస్తా: సాయి షణ్ముఖరెడ్డి

జేఈఈ అడ్వాన్స్ ద్వారా ఐఐటీ బాంబేలో సీఎస్ఈలో సీటు సాధించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని జేఈఈ మెయిన్స్‌లో ఓపెన్ కేటగిరిలో 52వ ర్యాంకు సాధించిన కె.సాయి షణ్ముఖరెడ్డి తెలిపారు. ఒత్తిడిని అధిగమించి జేఈఈ కోసం ప్రతిరోజు సగటున 14 గంటలు చదివినట్లు వెల్లడించాడు. కళాశాలలో నిర్వహించిన వారాంతపు, గ్రాండ్ టెస్టులు తప్పులు సరిదిద్దుకోవడానికి ఉపయోగ పడినట్లు చెప్పుకొచ్చాడు. అతని తండ్రి శ్రీనివాసరెడ్డి ల్యాబ్ అసిస్టెంట్‌గా పని చేస్తుండగా, తల్లి లక్ష్మీ నరసమ్మ గృహిణి.



తప్పుల్ని సరిచేసుకుంటూ: సుభాష్

వీక్లీ గ్రాండ్ టెస్టుల్లో వచ్చిన మార్కులను బేరీజు వేసుకుంటూ జేఈఈకి సన్నద్ధమయినట్లు రిజర్వేషన్ కేటగిరిలో జాతీయ స్థాయిలో 8వ ర్యాంకు సాధించిన దారా సుభాష్ వెల్లడించాడు. పరీక్ష రాసే సమయంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించాలని సూచిస్తున్నాడు. పది తరగతిలో 575, ఇంటర్‌లో 977 మార్కులు సాధించినట్లు చెప్పుకొచ్చాడు. ఐఐటీ మద్రాసులో సీఎస్ఈలో సీటు సాధించడమే లక్ష్యమని అంటున్నాడు.



అధ్యాపకుల ప్రణాళిక కీలకం: లక్ష్మీనారాయణ

పరీక్ష కోసం కళాశాలలో అధ్యాపకులు ఇచ్చే ప్రణాళిక ఎంతో కీలకమని జాతీయ స్థాయిలో ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో 11వ ర్యాంకు సాధించిన పాతూరి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. పరీక్షకు ముందు జరిగే గ్రాండ్ టెస్టులు అత్యంత కీలకమని చెప్పాడు. ప్రతిరోజు సగటున 12గంటలకుపైగా పరీక్ష కోసం సిద్ధం అయ్యానని, అడ్వాన్స్‌లో ర్యాంకు సాధించి ఐఐటీ మద్రాసులో సీఎస్ఈలో సీటు సాధించాలనే సంకల్పంతో ఉన్నట్లు వివరించాడు. పదో తరగతిలో 575, ఇంటర్ లో 985 మార్కులు వచ్చాయని చెప్పాడు.



ఒత్తిడిని అధిగమిస్తే మెరుగైన ఫలితాలు: యశ్వంత్

జేఈఈ కోసం సిద్ధం అయ్యేవారికి ఒత్తిడి ఉంటుందని, సబ్జెక్టులపై సంపూర్ణ అవగాహన ఉంటే దీనిని అధిగమించవచ్చని జాతీయ స్థాయిలో రిజర్వేషన్ కేటగిరిలో 13 వర్యాంకు సాధించిన కానేటి యశ్వంత్ పేర్కొన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి సబ్జెక్టులపై అవగాహన అవసరమని, అప్పుడే మంచి స్కోరింగ్ వస్తుందన్నారు. పదిలో 583, ఇంటర్‌లో 970 మార్కులు సాధించినట్లు యశ్వంత్ వెల్లడించారు.



నిరంతర అధ్యయనం అవసరం: హేమంత్

జేఈఈ కోసం నిరంతరం సబ్జెక్టులపై అధ్యయనం అవసరమని ఇడబ్ల్యూఎస్ కేటగిరిలో 18వ ర్యాంకు సాధించిన నంబూరి హేమంత్ అభిరామ్ తెలిపారు. తమ కళాశాలలో అధ్యాపకులు ఇచ్చిన కరిక్యూలమ్ జేఈఈకి ఉపయోగ పడిందని చెప్పారు. డేస్కాలర్‌గా ఉంటూ కళాశాలలో ప్రతి రోజు 10 గంటలకుపైగా పరీక్షకు సిద్ధం అయ్యానని, ఇంటి వద్ద కూడా ఉదయం సాయంత్రం సబ్జెక్టుల్ని అధ్యయనం చేసినట్లు వివరించాడు. అడ్వాన్స్ లో ర్యాంకు సాధించి బాంబే ఐఐటీలో సీఎస్ఈలో సీటు సాధించ డమే లక్ష్యమని చెప్పుకొచ్చాడు.



ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



బాపట్ల జిల్లా వార్తలు

8

ఆదివారం 20 ఏప్రిల్ 2025



సూర్యలంక సముద్రతీరంలో ఏపీటీడీసీ ఆధ్వర్యంలో నడిచే రిసార్టు

రిసార్టులకే.. ఓటు

- వేడుక ఏదైనా వేదికలివే
- తీరంలో వారంత వినోదాలు
- ప్రత్యేక ప్యాకేజీలతో ఆహ్వానాలు
- పర్యాటకుల సందడితో బీచ్ కళకల

SUNDAY S.P.E.C.I.A.L

స్థానికంగానే.. స్థానికులు

గతంలో రిసార్టులు బుక్ చేసుకునే వారిలో దూర ప్రాంతాలకు చెందినవారే అధికంగా ఉండే వారు. గుంటూరు, పల్నాడు జిల్లాలకు చెందిన వారితో పాటు బాపట్లకు చెందిన వారు ఆటవిడుపుగా సెలవు రోజు ఉదయం తీర ప్రాంతానికి వచ్చి సాయంత్రానికి తిరుగుబాట పట్టేవారు. కానీ ప్రస్తుతం ఉమ్మడి గుంటూరు జిల్లావాసులతో పాటు బాపట్లలో నివాసం ఉండే వారు కూడా వారాంతాల్లో రిసార్టులు బుక్ చేసుకుని తీరంలో సేదతీరుతు న్నారు. బిజీ లైఫ్‌లో రోజుల తరబడి టూర్స్ అంటే కష్టం. అందుకే అభిరుచులు మారుతున్నాయి. ఉన్న చోటే ఆటవిడుపు వెదుక్కుంటున్నారు.



పాండురంగాపురంలోని ఓ ప్రైవేటు రిసార్టులో స్విమ్మింగ్ పూల్ సదుపాయం

గణనీయంగా పెరిగారు

వీకెండ్స్‌ను ఎంజాయ్ చేసే వారి సంఖ్య గతంతో పోలిస్తే గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లా వ్యాప్తంగా భారీగా పెరిగింది. తీర ప్రాంతమే కాకుండా ఆధ్యాత్మిక క్షేత్రమో లేక సినిమానో ఇదీ కాదంటే ఓ మంచి రెస్టారెంట్లో కుటుంబంతో కలిసి భోజనం చేయడానికో వారాంతాలను వేదికగా చేసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఓ సర్వే వివరించిన వివరాల ప్రకారం రెండేళ్ల క్రితం వరకు వారాంతాల్లో ఆటవిడుపు అంటే ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజలకు సినిమానే ఉండేదని, కానీ ప్రస్తుతం నాలుగు నుంచి ఐదు ఆప్షన్లు పెట్టుకుని ఎంచుకుంటున్నారని తేల్చింది. అంతే కాకుండా వారాంతాల్లో ఎంజాయ్ చేసే కుంటుంబాల సంఖ్య గతంలో జిల్లా వ్యాప్తంగా మహా అయితే రెండు వేల వరకు ఉండేదని అది ప్రస్తుతం పదివేల వరకు చేరిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

పుట్టిన రోజు వేడుకలు.. పెళ్లి రోజు సంతోషాలు.. ఇతర కుటుంబ సంతోషాలు.. ఉద్యోగులు, స్నేహితుల సామూహిక సంబరాలు.. ఇలా కార్యక్రమాలు ఏవైనా చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అన్ని వర్గాలు రిసార్టుల బాట పడుతున్నారు. మధ్య తరగతి వర్గాలు గతంలో ఇంట్లోనో లేదంటే ఫంక్షన్ హాల్‌లోనో వేడుకలు జరుపుకునే వారు. ఉన్నత వర్గాలు సుదూర ప్రాంతాలకు వెళ్లి సంబరాలు చేసుకునేవారు. అయితే ప్రయాణ సమయం.. దూరాభారం.. తదితరాల కారణంగా సమీప ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలకే పలువురు జై కొడుతున్నారు. దీంతో బాపట్ల జిల్లా పరిధిలోని తీర ప్రాంతాలు పర్యాటకులతో కిటకిటలాడుతున్నాయి. కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో తీరప్రాంత అందాలను ఆస్వాదిస్తూ.. రణగొణ ధ్వనులకు.. దూరంగా వేడుకలను జరుపుకునేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. తీరప్రాంతంలోని సూర్యలంక, రామాపురం, పాండురంగాపురం, ఓడరేవు, చీరాల వరకు పెద్ద సంఖ్యలో వెలిసిన రిసార్టులు వినూత్నంగా ఆటవిడుపు కోరుకునే వారికి ఆహ్వానాలు పలుకుతున్నాయి.



సూర్యలంక తీరంలో పర్యాటకుల సందడి

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

అభిరుచులు మారుతున్నాయి.. వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి ఆస్వాదించే పర్యాటక అందాల కన్నా సమీపంలో ఉన్న తీర ప్రాంతమే ముద్దుగా కనబడుతోంది. పుట్టినరోజు, పెళ్లి రోజు సంబరం ఏదైనా సెలవు మాత్రం తీర ప్రాంత రిసార్టులే. లక్షలు ఖర్చుపెట్టి సుదూర ప్రాంతాలకు వెళ్లే కన్నా దగ్గరలో ఉన్న బీచ్ అందాలను చూడడానికే అధికశాతం మంది మొగ్గుచూ పుతున్నారు. వివిధ పనుల కోసం రాజధాని అమరావతి బాట పట్టేవారు కూడా ఒక ట్రెండు రోజులు బస చేయాలంటే తీర ప్రాం తంలోని రిసార్టులనే వేదిక చేసుకుం టున్నారు. గతంలో హైదరాబాద్, బెంగళూరు లాంటి ప్రాంతాల నుంచే పర్యాటకుల తాకిడి అధికంగా ఉండేది. కానీ స్థానికంగా ఉండే ప్రజల అభిరుచులు, ఆలోచనా ధోరణి కూడా మారి దగ్గరలో ఉండే పర్యాటక అందాలు చూడడానికే వీరు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో గతంలో ఎప్పుడూ లేని విధంగా వారాంతాల్లో రిసార్టుల్లో గదులు దొరకడమే గగనంగా మారింది. మామూలు రోజుల్లో కంటే శని, ఆదివారాల్లో గదుల టారిఫ్‌లను అమాంతం పెంచి నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. మామూలు రోజుల్లో బాపట్ల, చీరాల తీర ప్రాంతాల్లో రూ.2,000కు కూడా గది దొరుకుతుంది. కానీ వారాంతాల్లో 3,000 నుంచి సౌకర్యాలను బట్టి 15,000 వరకు రిసార్టుల్లో గదుల ధర ఉంటుంది. శని, ఆదివారాల్లో రిసార్టుల్లో బస చేసే వారి సంఖ్య 5,000 మంది నుంచి 6,000 వరకు ఉంటుంది. పర్యాటక శాఖ ప్రాథమికంగా చేపట్టిన సర్వేలోనే వారాంతాల్లో రిసార్టుల్లో ఉండే వారి సంఖ్య ఉమ్మడి గుంటూరు జిల్లా వాసుల 30 శాతంగా ఉంటే బయటి వారిది 70 శాతంగా ఉంది. ఈ గణాంకాలే మారుతున్న ఆలోచనా ధోరణులకు అద్దం పడుతున్నాయి. తీర ప్రాంతాల్లో రిసార్టుల సంఖ్యే దాదాపు 55 వరకు ఉన్నాయి. గతంలో అయితే రిసార్టుల్లో ఉండే వారిలో 90 శాతం బయటి ప్రాంతాల నుంచి అంటే హైదరాబాద్, బెంగళూరు వాసులే ఉండేవారు. కానీ ఇప్పుడు రిసార్టుల్లోని పర్యాటకుల రికార్డులను పరిశీలిస్తే 30 శాతం మంది బీచ్‌లకు పది నుంచి 70 కిలోమీటర్ల దూరంలో నివాసం ఉండేవారే ఉండడం గమనార్హం. ఇక తీర ప్రాంతంలో ఫొటోషూట్‌లు, షార్ట్ ఫిల్మ్‌ల చిత్రీకరణలకు వచ్చే వారి సంఖ్య కూడా ఇటీవల పెరుగుతోంది. దీంతో రిసార్టులు పర్యాటకులతో కళకళలాడుతున్నాయి.

బడ్జెట్ ధరల్లో ధూంధాంగా..

పుట్టినరోజు, పెళ్లి రోజు లేదా మరింకేదైన సంబరం కావచ్చు బడ్జెట్ ధరలోనే రిసార్టులు ఆహ్వానం పలుకుతున్నాయి. ఇంటి దగ్గరో లేక మండపాలు, ఫంక్షన్ హాల్లో అయితే పెద్ద సంఖ్యలో అతిథులను పిలవడంతో పాటు ఖర్చు కూడా ఎక్కువ అవుతుంది. ఈ విధానానికి స్వస్తి పలికి కుటుంబ సభ్యులతో పాటు ఆప్తులనుకున్న కొందరితో వేడుకను ధూంధాంగా జరుపుకుంటున్నారు. ఇలాంటి వేడుకల కోసం రిసార్టులు ప్రత్యేక (మిగతా 10వ పేజీలో)



పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

వారాంతాల్లో.. అన్ని వర్గాలు

గతంలో రిసార్టుల్లో వీకెండ్ ఎంజాయ్ అనేది ఓ సెక్షన్ ప్రజలకే పరిమితమయ్యేది. అదికూడా సాఫ్ట్‌వేర్ కొలువుల్లో స్థిరపడినవారే ఈ తరహా ఆటవిడుపునకు ప్రాధాన్యమిస్తారనే ప్రచారం ఉంది. కానీ ప్రజల ఆర్థిక పరిస్థితులు గతంతో పోల్చుకుంటే మెరుగయ్యాయి. కొలువులంటే సాఫ్ట్‌వేర్ కాదు ఇంకా ఎన్నో వినూత్న స్టార్టప్స్ స్థానికంగానే ఆహ్వానం పలుకుతున్నాయి. దీంతో వారాంతాల్లో వారి గమ్యస్థానం కూడా తీర ప్రాంత రిసార్టులే అవుతున్నాయి. వ్యవసాయ కుటుంబాలు కూడా శని, ఆది వారాల్లో ఆటవిడుపునకు కేటాయించే వారి సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అధిక శాతం కుటుంబాలు సేద్యం మీద ఆధారపడినవే. వారి పిల్లల్లో చాలా వరకు మంచి కొలువుల్లో రాణిస్తున్నారు. విదేశాలతో పాటు మనదేశంలోని మెట్రోపాలిటన్ సిటీల్లో స్థిరపడ్డారు. వారు ఆన్‌లైన్‌లో తీరంలోని రిసార్టు బుక్ చేసి తల్లిదండ్రులను, కుటుంబసభ్యులను రిసార్టుల బాట పట్టిస్తున్న వారి సంఖ్య ఇటీవల పెరిగింది.



సూర్యలంక బీచ్‌లో పర్యాటకులు సేద తీరడానికి ఏర్పాటు చేసిన బల్లలు

పర్యాటక శోభతో బీచ్‌ల అభివృద్ధి

- రామాపురం స్వచ్ఛాంధ్రలో కృతికాశుక్ల

చీరాల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రామాపురం, వాడరేవు బీచ్‌లు పర్యాటక శోభతో అభివృద్ధి కానున్నాయని ఇంటర్ బోర్డు కమిషనర్, జిల్లా ప్రత్యేకాధికారి కృతికాశుక్ల తెలిపారు. శనివారం రామాపురం సముద్రతీరంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామాపురం ఆంజనేయ స్వామి విగ్ర హం నుంచి ర్యాలీ నిర్వహించి తీరంలో చీపుర్లతో పారిశుధ్య కార్య క్రమాలు చేపట్టారు. మానవహారంలో నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీచ్‌ల అభివృద్ధితో నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉపాధి అవ కాశాలు లభిస్తాయన్నారు. కలెక్టర్ వెంకటమురళి మాట్లాడుతూ పర్యాటకులతో స్నేహపూర్వకంగా మెలగాలని, పర్యాటకుల విశ్వాసానికి భంగం కలగకుండా చూడాలన్నారు. తీరంలో రూ.40 లక్షలతో అభివృద్ధి పనులు, కమ్యూనిటీ హాల్స్ మోడరన్ టాయిలెట్స్ ప్రారంభిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య మాట్లాడుతూ తీరంలో రక్షణ దిశగా అడుగులు వేసినట్లు చెప్పారు. పేయింగ్ విధానంతో బీచ్ పార్క్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో జేసీ ప్రఖర్‌జైన్, డీఆర్వో గంగాధర్‌గౌడ్, ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, వైద్యాధికారి విజయమ్మ, డ్వామా పీడీ విజయలక్ష్మి,ఉద్యాన ప్రతినిధి జెన్నెమ్మ, తహసీల్దార్ గోపీకృష్ణ పాల్గొన్నారు.



తీరంలో పారిశధ్యం నిర్వహిస్తున్న ప్రత్యేక అధికారి కృతికా శుక్ల, కలెక్టర్ వెంకటమురళి, జేసీ ప్రఖర్‌జైన్, ఎమ్మెల్యే కొండయ్య



రామాపురం తీరంలో మానవహారం

సహజ వనరులకు ఆటంకం కలిగిస్తే చర్యలు

సహజ సిద్ధమైన వనరులకు ఆటంకం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తానని కలెక్టర్ వెంకటమురళి హెచ్చరించారు. రామాపురం తీరంలో రిసార్ట్స్ నిర్వాహకులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రకృతి వనరులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ రిసార్ట్స్ నిర్వాహకులు వ్యాపారాలు సాగించాలన్నారు. వృక్షాలను తొలగించి వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్ని వేల మొక్కలైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, వాటిని రిస్టార్ట్స్ ఎదురుగా నాటాలని సూచించారు.

అంతరాయం లేకుండా కరెంటు

- పీఎం సూర్యఘర్‌ని వినియోగించుకోవాలి
- జూన్‌కి జిల్లాలో 2 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- అద్దంకి డివిజన్ సమీక్షలో ట్రాన్స్‌కో ఎస్ఈ ఆంజనేయులు

అద్దంకి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): వేసవిలో అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ప్రణాళిక రూపొందించినట్లు ట్రాన్స్‌కో ఎస్ఈ ఆంజనేయులు తెలిపారు. అద్దంకి డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులతో శనివారం స్థానిక విద్యుత్ భవన్‌లో ఎస్ఈ సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ వినియోగాన్ని అంచనా వేసి అందుకు తగ్గట్లుగా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 700కు పైగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని, జూన్ చివరి లోపు పెండింగ్‌లో ఉన్న 2వేల వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేస్తామన్నారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నా రు. ఇందుకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుండగా, మిగిలిన మొత్తాన్ని బ్యాంక్‌ల నుంచి 7 శాతం వడ్డీతో రుణం కూడా పొందే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 660 ఏర్పాటు చేసుకోగా, మరో 13 వేల మంది నమోదు చేసుకున్నట్లు చెప్పారు.



విద్యుత్‌శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎస్ఈ ఆంజనేయులు

ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు సుమారు లక్ష మంది ఉన్నార ని, అవకాశం ఉన్న అన్ని ఇళ్లపై సోలార్ విద్యు త్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. సమావే శంలో ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, ఏవో(ఫైనాన్స్) శ్రీనివాస్, అద్దంకి, మార్టూరు డీఈఈ లు దామోదర్, సురేంద్రబాబు, డివిజన్ పరిధిలోని ఏఈలు పాల్గొన్నారు.

వైసీపీ నేత ఫ్యాక్టరీలో పేలుడు పదార్థాలు

- ఎస్పీ ఆదేశాలతో తనిఖీలు.. మందుగుండు స్వాధీనం
- ఇద్దరిపై కేసు నమోదు




గ్రానైట్ ఫ్యాక్టరీలో పట్టుబడిన ఈడీలను పరిశీలిస్తున్న పోలీసు అధికారి

మార్టూరు, బాపట్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నేతకు చెందిన గ్రానైట్ ఫ్యాక్టరీ, గోడౌన్‌లో శనివారం పోలీసుల తనిఖీల్లో భారీగా పేలుడు పదార్థాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అక్కడ పెద్దఎత్తున అనుమతి లేని పేలుడు పదార్థాల నిల్వ ఉన్నాయనే సమాచారం ఎస్పీ తుషార్‌డూడీ కి దీంతో ఆయన ఆదేశాలు మేరకు మా ర్టూరు సీఐ ఎం.శేషగిరిరావు, ఇంకొల్లు సీఐ రమణయ్య ఆధ్వర్యంలో మార్టూరు మండలం నాగరాజుపల్లికి చెందిన వైసీపీ నేత దాసం హనుమంతరావుకు చెందిన గ్రానైట్ పరిశ్రమలో, ఆయన గోడౌన్‌లో తనిఖీలు చేపట్టారు. శనివారం ఉదయం నుంచి సంబంధిత వైసీపీ నేత సమక్షంలోనే పోలీసులు తనిఖీలు చేపట్టారు. గ్రానైట్ ఫ్యాక్టరీలో 2,300 ఎలక్ట్రానిక్ డిటోనేటర్స్(ఈడీ)లు, గోడౌన్‌లో మూడు రకాలైన జిలెటిన్ స్టిక్స్, డీఎఫ్, ఓడీలు మందుగుండు సామగ్రి దాదాపుగా 10 టన్నులను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో ముందుజాగ్రత్తగా గోడౌన్, పరిశ్రమ వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిసింది.

ఏళ్లుగా అక్రమ వ్యాపారం..

వైసీపీ అధికారంలో ఉన్నసమయంలో దాసం హనుమంతరావు గ్రామంలో చక్రం తిప్పారు. బల్లికురవ, సంతమాగులూరు మండలాల్లోని గ్రానైట్ క్వారీలకు, కంకర మిల్లులకు పేలుడు పదార్థాలను ఏళ్లుగా సరఫరా చేస్తున్నాడు. వేరే వ్యక్తికి చెందిన లైసెన్సును అడ్డుగా పెట్టుకుని ఈయన ఈ వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం. జనావాసాల మధ్య ఉన్న గోడౌన్‌లో పేలుడు పదార్థాల నిల్వపై రెండు నెలలు కిందట గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఎస్పీ ప్రత్యేకంగా దృష్టి సారించడంతో వైసీపీ నేత బండారం బయటపడింది. పేలుడు పదార్థాల విషయం తెలిసి బాపట్ల డీఎస్పీ ఆంజనేయులు మార్టూరు స్టేషన్‌కు వచ్చి వాటిని పరిశీలించారు. దాసం హనుమంతరావు, దాసం వీరాంజనేయులుపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అనుమతి లేకుండా ఇంత పెద్దఎత్తున ఈడీలు, మందుగుండు సామగ్రి దొరకడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.


75th
BIRTH DAY
జన్మదిన
శుభాకాంక్షలు
ఆత్మ విశ్వాసమే మీ ఆయుధం,
అనితర నేతృత్వ సామర్థ్యం
పోరాట పటిమకు నిలువెత్తు రూపం మీరు
నవ్యాంధ్రప్రదేశ్ భవితకు సముజ్వల ఆశాదీపం
తెలుగుదేశం పార్టీ రథసారథి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ....
మీరు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని
మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ.....
జూలకంటి బ్రహ్మానందరెడ్డి
మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు

ఆగని అకృత్యాలు

● టీడీపీ నేతలపై వైసీపీ మూకలు దాడి
● పరామర్శించిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్ల రూరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ నేతల అకృత్యాలు ఆగడం లేదు. టీడీపీ నేతలపై దాడులు చేస్తూ విచక్షణా రహితంగా గాయపరుస్తున్నారు. పాత కక్షల నేపథ్యంలో టీడీపీ నేతలపై వైసీపీ మూకలు దాడి చేసి గాయపరిచిన ఘటన మాచర్ల మండలం జమ్మలమడకలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. 2023లో జమ్మలమడక గ్రామానికి చెందిన టీడీపీ నేత జలసూత్రపు శ్రీకాంత్‌పై వైసీపీ మూకలు ఇంటి స్థలం విషయంలో ఘర్షణకు దిగి దాడి చేశాయి. ఇటీవల గ్రామంలో టీడీపీ, వైసీపీ నేతల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో కక్ష పెంచుకున్న వైసీపీ మూకలు టీడీపీ నేతలు జలసూత్రపు శ్రీకాంత్, పవన్ గృహలకు వెళ్లి కర్రలు, గొడ్డళ్లతో విచక్షణారహితంగా దాడి చేశాయి. అడ్డుకోబోయిన శ్రీకాంత్ మేనమామ, టీడీపీ నేత మన్నెకుంట నరసింహపై కూడా దాడి చేశారు. తీవ్రంగా గాయాలపాలైన శ్రీకాంత్, పవన్, నరసింహరావును పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మాచర్ల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడిన టీడీపీ నేతలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

రక్తపాతం ఇంకెంతకాలం పిన్నెల్లి..?

'పచ్చని పల్లెల్లో ఇంకెంతకాలం రక్తపాతం సృష్టిస్తావు పిన్నెల్లి.' అంటూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న జమ్మలమడక టీడీపీ నేతలను శనివారం ఆయన పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో కొంత కాలంగా వైసీపీ మూకలు టీడీపీ నేతలు, కార్యకర్తలపై కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాయని అది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఐదేళ్లుగా మాచర్ల నియోజకవర్గంలో సృష్టించిన అరాచకం, దౌర్జన్యం, దాడులు, అవినీతి కేసుల్లో జీవితాంతం జైలులో ఉంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు వైసీపీ నేతలు, కార్యకర్తలను తోడు తీసుకొని వెళ్లేందుకే పల్లెల్లో అలజడులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో అభివృద్ధిని ఓర్వలేకనే ఇటువంటి దాడులకు తెగబడుతున్నారని ధ్వజమెత్తారు. హత్యా రాజకీయాలు చేస్తే సహించేది స్పష్టం చేశారు. దాడుల వెనుక ఎంతటి వారున్నా చట్టపరంగా శిక్షపడేలా చూస్తామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. టీడీపీ నేతల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ కేపీ చారిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. టీడీపీ మండలాధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ ఉన్నారు.

మల్టీ టాలెంటెడ్ మోసగాడు

● ప్రభుత్వ ఉద్యోగాలంటూ నిరుద్యోగులకు టోకరా
● సగం ధరలకే బంగారం, స్థలాలంటూ మోసం
● రూ.1.50 కోట్ల వరకు కొల్లగొట్టిన కేటుగాడు
● నిందితుడి అరెస్ట్, ఫేక్ స్టాంపులు, ల్యాప్‌ట్యాప్‌లు సీజ్

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఉన్నత చదువులు పూర్తి చేసిన నిద్యోగులు, వారి కుటుంబ సభ్యులను టార్గెట్ చేసి, ఏపీ సచివాలయం, న్యాయ స్థానాలు, ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలిప్పిస్తామని రూ.కోట్లల్లో వసూలు చేసి కుచ్చుటోపి పెట్టిన ఉదంతం తెనాలిలో వెలుగు చూసింది. బాధితుడు ఆళ్లమూడి శివప్రసాద్ త్రీటౌ న్ పోలీసులను ఆశ్రయించడంతో దర్యాప్తుల్లో దిమ్మతిరిగే వాస్తవాలు బయటపడ్డాయి. ఈ మేరకు నిందుతుడిని, అతడు వినియోగించిన ఎలక్ట్రానిక్స్ వస్తువులతో త్రీటౌన్ సీఐ రమేష్‌బాబు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. తెనాలి చెంచుపేటలోని అమరావతి ప్లాట్స్‌కు చెందిన ఆరెమండ తేజకృష్ణ కమల్ బి.టెక్ పూర్తిచేశాడు. ఈజీ మనీ కోసం ఉద్యోగాలు, స్థలాలు, బంగారం పేరిట మోసాలకు తెరలేపాడు. తొలుత తాను ఏపీ సెక్రటేరియట్‌లో ఏఎస్‌వోగా పనిచేస్తున్నాని బంధువులకు, ఇతరులకు చెప్పి పరిచయాలు పెంచుకున్నాడు. అయా ఇళ్లల్లో ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నవారితో చనువుగా ఉంటూ.. తన పలుకుబడిని ఉపయోగించి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నమ్మబలికాడు. తన మాటలు నమ్మిన పలువురు నిరుద్యోగులకు పలు ఉద్యోగాలకు రూ.1.5 లక్షలు, రూ.2.5 లక్షలు, రూ.4.5 లక్షలు వంతున ఖర్చు అవుతుందని చెప్పాడు. రూ. లక్ష జీతం వచ్చె ప్రభుత్వ ఉద్యోగాలంటూ చెప్పడంతో.. బాధితులు తల్లిదండ్రులను ఒప్పించి, నగదును తేజకృష్ణకు ముట్టజెప్పారు. తొలుత 30 నుంచి 50 రోజుల్లో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ అంటూ తాను రూపోందించిన ఫేక్ వెబ్ సైట్‌లో అభ్యర్థుల వివరాలు నమోదు చేసి, ఓటీపీ కూడా పంపడంతో నిజమేనని బాధిత నిరుద్యోగుల నమ్మకం పెంచుకున్నారు. రోజులు గడుస్తున్నా కాల్ లెటర్ రాకపోవడంతో తేజకృష్ణను వారు ప్రశ్నించారు. వారం పది రోజుల్లో వస్తుండంటూ సమాధానం తను సమాధానం ఇస్తూ వచ్చాడు. బాధితుల ఒత్తిడి పెరగడంతో ఫేక్ కాల్ లెటర్‌ను తానే సృష్టించి పంపాడు. ఆ లెటర్లు అందుకున్న బాధితులు మంచి ఉద్యోగం వచ్చిందన్న ఆనందంతో తమ స్నేహితులు, బంధువులకు చెప్పారు. వారు కూడా నగదు చెల్లిస్తామని.. ఉద్యోగం కావాలని కోరడంతో పెద్ద మొత్తంలో నగదు వసూలు చేశాడు. ఇవేకాక రూ.కోట్లు విలువ చేసే స్థలాలను రూ. 40 లక్షలు రూ. 50 లక్షలకే ఇప్పిస్తానంటూ నమ్మబలికి ఫేక్ డాక్యుమెంట్లతో మోసాలకు పాల్పడ్డాడు. అంతటితో ఆగక బంగారం తక్కువ ధరకే ఇప్పిస్తానంటూ పలువురు మహిళల వద్ద రూ.లక్షల్లో వసూలు చేసి మోసం చేశాడు. ఇలా దాదాపుగా రూ. ఒక కోటి 50 లక్షలు పైనే కొళ్లగొట్టినట్లు సీఐ కే సు వివరాలు వెల్లడించారు. ఆ డబ్బుతో నిందితుడు ఇల్లు కట్టుకుని, అప్పులను తీర్చుకుంటూ జల్సాగా జీవితం సాగిస్తున్నాడు. నిందుతుడిపై అనుమానం వచ్చిన బాధితులు సెక్రటేరియట్‌లో ఇతని ఉద్యో గంపై ఆరా తీసి వాస్తవాలు తెలుసుకుని, తాము మోసపోయామని గ్రహించారు. బాధితులు ఫిర్యాదు చేయడంతో.. దర్యాప్తు చేప ట్టి శనివారం నిందుతుడిని ఇంట్లో ఉండగా అరెస్ట్ చేరసినట్లు సీఐ రమేష్ బాబు వివరించారు.నిందితుడి వద్దసీజ్ చేసిన వస్తువులను కోర్టులో హాజరు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. సీఐ, ఎస్సైలు, ఇతర సిబ్బందిని ఎస్పీ సతీష్‌కుమార్, డీఎస్పీ జనార్ధనరావు ప్రత్యేకంగా అభినందించారు. ఎస్సైలు ప్రకాష్‌రావు, కరిముల్లా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రమేష్‌బాబు

సివిల్ సర్వీస్ హబ్‌గా అమరావతి

తక్షశిల ఐఏఎస్ అకాడమీ ఎండీ దుర్గాప్రసాద్

పెదకాకాని, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అమరావతిని సివిల్ సర్వీస్ హబ్‌గా మార్చాలనే ఏకైక లక్ష్యంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమన్వయంతో తక్షశిల ఐఏఎస్ అకాడమీ కృషి చేస్తుందని మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ లక్ష్యసాధనలో భాగంగానే రెండు రోజుల జాతీయ సదస్సును ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు శనివారం ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ విభాగానికి చెందిన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కే చక్రవర్తి మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీతోపాటు సివిల్స్ సర్వీస్ కు సిద్ధం అవ్వాలనుకునే వారికి ఏఎన్‌యూలో తక్షశిల ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో అందిస్తున్న బీఏ,ఎంఏ పబ్లిక్ పాలసీ అత్యద్భుతంగా ఉందన్నారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించడం కోసం కష్టపడాలని, పోటీ పరీక్షలలో తగిన మెలకువలతో ముందుకు సాగాలన్నారు. మరో ప్రత్యేక అతిథి రాష్ట్ర పూర్వ ప్రిన్సిపల్ సెక్రటరీ వీఎన్ విష్ణు మాట్లాడుతూ విద్యార్థులకు దేశంలోని ఎన్నికల విధానంపై సుదీర్ఘ ఉపన్యాసం అందించారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీ సేవలు మరింత విస్తృతం అవ్వాలని, బీఏ పబ్లిక్ పాలసీ వంటి కోర్సులను సివిల్స్‌కు అనుగుణంగా వర్సిటీలో ఏర్పాటు చేయడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ జాతీయ సదస్సుకు ఆర్ట్స్ కామర్స్ లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎమ్ సురేష్ కుమార్ సభాధ్యక్షత వహించగా, ఆచార్య బట్టు నాగరాజు సంచాలకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి వీసీ కంచర్ల గంగాధరరావు, రిజిస్ట్రార్ జీ సింహాచలం, విద్యార్థులు, అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఇన్‌చార్జి వీసీ గంగాధరరావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి విష్ణు తదితరులు

రిసార్టులకే ఓటు

(5వ పేజీ తరువాయి)

ప్యాకేజీతో ఆకర్షిస్తున్నాయి. రిసార్టు అద్దె కాకుండా ప్రత్యేకంగా వీటి కోసం చార్జ్ చేస్తున్నారు. ఈ ప్యాకేజీ రేటు అతిథుల సంఖ్యను బట్టి రూ.25,000 నుంచి రూ.5,00,000 వరకు ఉంది. చివరి మూడు నెలల్లో రిసార్టులు వేదికగా బాపట్ల, చీరాల ప్రాంతాలలో దాదాపు 400 మినీ ఫంక్షన్లు జరగ్గా అధికశాతం రూ.50,000 నుంచి లక్షలోపు ఉన్న ప్యాకేజీలు కావడం గమనార్హం. వారిచ్చే ప్యాకేజీలోనివి కాకుండా అదనంగా అలంకరణలు, ఫుడ్‌మెనూ మార్చుకోవాలంటే మరింత ఖర్చు పెట్టాల్సిందే. ఇలా జరిగే మినీ వేడుకల్లో దాదాపు సగం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని వారివే కావడం గమనార్హం. తీర ప్రాంతంలో రిసార్టులు అంటే గతంలో గదుల వరకే పరిమితమయ్యేవి. కానీ ఇప్పుడు పిల్లలకు ఆట వస్తువులు మొదలుకుని స్విమ్మింగ్ పూల్ సౌకర్యం ఎన్నో అధునాతన సదుపాయాలు అక్కడ అందుబాటులోకి వచ్చాయి. గదుల ఆక్యుపెన్సీ ఇద్దరి నుంచి ముగ్గురి వరకే ఉంటుంది. కానీ పదిహేను మంది వరకు ఒకే చోట సేదతీరేలా హాల్ లాంటి గదులను కూడా తీర ప్రాంతంలో అందుబాటులోకి తెస్తున్నారు. ముఖ్యంగా పిల్లల కోసం పిల్లల పార్కులు ఏర్పాటు చేస్తున్నారు. ఓ మినీ ఎగ్జిబిషన్‌ను తలపించేలా అవి ఉంటున్నాయి.

రైలు కింద పడి యువకుడు మృతి



రాజశేఖర్ (ఫైల్)

దాచేపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : రైలు కింద పడి యువకుడు మృతిచెందిన సంఘటన శనివారం నడికూడి రైల్వే జంక్షన్ సమీపం లో బీ క్యాబిన్ వైపు జరిగింది. యువకుడుని దాచేపల్లి మండలం సారంగపల్లి అగ్రహారంకు చెందిన రాజశేఖర్(22)గా గుర్తించారు. మృతదేహాన్ని జీఆర్‌పీ పోలీసులు గురజాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

1 నుంచి వేసవి కళా పరిచయ శిక్షణ శిబిరం

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): గుంటూరులోని సంపత్‌నగర్, శ్రీరామ నామ క్షేత్రంలో శ్రీ సద్గురు కళా నిలయం ఆధ్వర్యంలో మే 1 నుంచి 31 వరకు ఉచిత వేసవి కళా పరిచయ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బసవరాజు జయశంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో కూచిపూడి నృత్యం, సంగీతం (గాత్రం), భగవద్గీత, చిత్రలేఖనం అంశాలపై శిక్షణ జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల్గిన వారు ఈనెల 20 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 98857 90042, 70938 78358 అనే నెంబర్‌లలో సంప్రదించాలని సూచించారు.

కోడె దూడకు ఆపరేషన్ విజయవంతం



కోడె దూడ కాలికి ఆపరేషన్ చేసి రాడ్స్ వేసిన దృశ్యం

గుంటూరు సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరం లోని ఏటుకూరు రోడ్డులో ప్రమాదంలో గాయపడి విలవిలాడుతున్న కోడె దూడను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జీ రామకృష్ణ ప్రసాద్ అధికారులను అప్రమత్తం చేసి పాలీ క్లినిక్‌లో చేర్పించిన విషయం విధితమే. ఈ ఘటన ఈ నెల 14వ తేదీన జరిగింది. ఆ కోడెకు ఎడ మకాలు విరిగి పోవటంతో పాలీ క్లినిక్‌లోని సర్జన్ ఎల్ నాగేశ్వర రావు శస్త్ర చికిత్స నిర్వహించారు. కోడె కాలి ఎముక ముక్కలుగా విరగటంతో రాడ్స్ వేశారు. ఆపరేషన్ ప్రక్రియను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఓ నరసింహారావు, డిప్యూటీ డైరెక్టర్ రత్న జ్యోతి దగ్గర ఉండి పర్యవేక్షిం చారు. కోడె కాలికి రాడ్స్ వేయటం విజయవంతంగా ముగిసిందని సర్జన్ లక్కింశెట్టి నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం కోడెను గుంటూరు పాలీ క్లినిక్‌లోని ఇన్ పేషంట్ వార్డ్‌లో ఉంచి వైద్యసేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు.

జేఈఈ ర్యాంకర్స్‌తో భాష్యంలో సంబరాలు

గుంటూరు(విద్య), ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులతో భాష్యం విద్యాసంస్థల్లో శనివారం సంబరాలు నిర్వహించారు. భారీ స్థాయిలో బాణసంచాపేల్చి వేడుకలు నిర్వహించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు,అధ్యాపకులు చంద్రమౌళినగర్ మెయిన్ క్యాంపస్‌లో ర్యాలీ నిర్వహించారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేతరామ్, ఐఐటీ కోఆర్డినేటర్ ఆదన్ తదితరులు భారీ కేక్ కట్‌చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ర్యాంకర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



18వ ర్యాంకర్ సాయిమనోజ్ఞను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

జేఈఈ మెయిన్స్‌లో శ్రీచైతన్య ప్రభంజనం

గుంటూరు(విద్య),ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జోన్ నుంచి అన్నికేటగిరిల్లో అత్యుత్తమ ర్యాంకులు తమ విద్యార్థులు సాధించారని వివరించారు. తమ విద్యార్థి ఎన్ హేమంత్ అభిరామ్ 18వ ర్యాంకు, ఎన్ పవన్‌సాయితేజ 102, ఎస్ హర్షవర్ధన్ రెడ్డి 104, వీ సాయిశ్రీరామ్‌సాత్విక్ 130, ఎల్ కార్తికేయ 149, కే అనిల్ కుమార్‌నాయక్ 184, ఎండీ తబిషఅయాన్ 241, ఏ హర్షవర్ధన్ 251, టీ రుద్రతేజ 278, వీ హర్షవర్ధన్‌రెడ్డి 282, జీ సాయిమనోజ్ 377, డీ చరణ్‌సాయిరెడ్డి 402, జీ వైష్ణవి 439, కే జ్యోతిస్వరూప 470, టీ మణికంఠ 638, ఆర్ సాయిపవన్‌రోహిత్ 828, ఆర్ సాయిగోపాల్ నాయక్ 892, డీ రోహిత్ 915, డీ ఎలియాజర్ 916 ర్యాంకులు సాధించారన్నారు. 1000లోపు 19 మంది, 2వేల లోపు 38 మంది, 5వేలలోపు 72 మంది, 10వేలలోపు 210 మంది ర్యాంకులు సాధించినట్లు దుర్గాప్రసాద్ తెలిపారు. విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ, డీన్స్ సురేష్, చంద్రశేఖర్, కృష్ణ, అసోసియేట్ డీన్ హరిబాబు, ఏజీఎం ఎల్‌టీసీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్స్ అభినందించారు.



ర్యాంకర్లతో ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్ తదితరులు

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

ఆరోగ్య బాపట్ల కోసం సమష్టిగా కృషి చేయాలి

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ, బాపుడా చైర్మన్ రాజశేఖరబాబు తదితరులు

బాపట్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పట్టణాన్ని ఆరోగ్య బాపట్లగా తీర్చిదిద్దుకోవటానికి సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పిలుపునిచ్చారు. పట్టణంలోని 23వ వార్డు వివేకానందకాలనీలో రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రతి మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, నాయకులతో కలిసి స్వచ్ఛతా ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే వేగేశన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన ఇంట్లో పనికిరాని ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పురపాలక సంఘంనకు అందజేయటం ద్వారా వాటిని ఆర్ఆర్ఆర్ ద్వారా రీసైక్లింగ్ చేయటానికి తరలిస్తారని చెప్పారు. పట్టణ పరిధిలోని దోమల నివారణకు తీసుకున్న చర్యలను వివరించారు. రానున్న నాలుగురోజుల్లో తవ్వకాల్వలో మట్టిపూడిక తీత పనులు ప్రారంభిస్తామని చెప్పారు. అనంతరం రెడ్‌క్రాస్ సొసైటీ వారు పారిశుధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన గ్లౌజుల కిట్‌లను పంపిణీ చేశారు. అనంతరం స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, ఆర్డీవో పి.గ్లోరియా, తహసీల్దార్ షేక్ సలీమా, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బి.ఎస్.నారాయణభట్టు, పట్టణ పార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, చెన్నుపాటి కిషోర్, బండి సుబ్బరామయ్య, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావు, కిషోర్, సుబ్రహ్మణ్యం, వంశీ, జి.గిరిజారాణి, ధర్మేంద్ర రెడ్డి, శీలం శ్రీనివాసరావు తదిరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో...



స్వచ్ఛంధ్రా- స్వచ్ఛదివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శనివారం స్వచ్ఛంధ్రా-స్వచ్ఛదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలీసుస్టేషన్‌లతోపాటు జిల్లా పోలీసు కార్యాలయంలో కూడా పరిసరాలు పరిశుభ్రం చేశారు. వ్యర్థాలు, పిచ్చిమొక్కలు, ముళ్ళచెట్లను తొలిగించి పరిశుభ్రం చేశారు. ఏఆర్ డీఎస్పీ విజయసారధి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, ఎంటీఆర్ఐ శ్రీకాంత్, ఇతర పోలీసు సిబ్బంది కలిసి ప్రధాన కార్యాలయం ఆవరణలో ఉన్న పేరెడ్ గ్రౌండ్‌ను, ఎస్పీ క్యాంప్ కార్యాలయ పరిసరాలను పరిశుభ్రం చేశారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే ఆహ్లాదకరమైన వాతావరణం భావితరాలకు కల్పించటం జరుగుతుందని ఏఆర్ డీఎస్పీ విజయసారధి తెలిపారు.

● భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని కలెక్టరేట్ ఏవో సీతారత్నం తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం స్వచ్ఛంధ్రా-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. వ్యర్థాలు, పిచ్చిమొక్కలు తొలిగించారు. పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు షేక్ షఫీ, వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

● పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతఅని జిల్లా పౌరసంబంధాలశాఖ అధికారిణి కె.సుబాషిణి తెలిపారు. స్థానిక ఐఅండ్‌పీఆర్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం స్వచ్ఛంధ్రా-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యోగులతో కలిసి చిత్తశుద్దితో స్వచ్ఛంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ ఎస్.కృష్ణమోహన్, సీనియర్ అసిస్టెంట్ పద్మావతి, ఇందిర, శివ, అంజమ్మ, సుబ్బారావు, దేవరకుమారి పాల్గొన్నారు.

● పట్టణంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో శనివారం స్వచ్ఛంధ్రా-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ-వేస్ట్ ఉత్పత్తి తగ్గించుకోవాలని వాటిని ఒకచోట ఉంచి రీసైక్లింగ్ సెంటర్‌కు పంపించాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

భట్టిప్రోలులో...

భట్టిప్రోలు (కొల్లూరు), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : గృహాల్లో నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులను తగుల బెట్టకూడదని ఎంపీడీవో ఎస్.వెంకటరమణ సూచించారు. భట్టిప్రోలులో స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర ర్యాలీ ఎంపీడీవో ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగంలేని వస్తువులను తగలబెట్టకుండా పంచాయతీ, డ్వాక్రా సంఘాలు ద్వారా సేకరించి ఘన వ్యర్థాల కేంద్రం వద్ద రిసైక్లింగ్ చేస్తే పంచాయతీలకు ఆదాయం సమకూరడంతో పాటు సమాజంపై దుష్ఫలితాలు తగ్గుతాయన్నారు. ర్యాలీలో జడ్పీటీసీ ఉదయభాస్కరి, డిప్యూటీ ఎంపీడీవో ఊహారాణి, ఏవో జలజ, ఏపీఎం శ్రీమన్నారాయణ, పంచాయతీరాజ్ ఏఈ సేతు రామచంద్రరావు, ఏపీవో శివపార్వతి, ఆర్‌డబ్ల్యుస్ ఏఈ శివకృష్ణ, ఆర్ఐ ఫణికుమార్, వీఆర్వోలు కాళికృష్ణ, పుల్లయ్య, ప్రసాద్, జక్రయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

వేమూరు మండలంలో...

వేమూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధి గ్రామాల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిర్వహించారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి ర్యాలీలు నిర్వహించారు. జంపని గ్రామంలో జరిగిన సభకు కార్యదర్శి ఆంజనేయప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈవోపీఆర్డీ శేఖర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు శుద్ధమైన ఆహారాన్ని సేవించాలన్నారు. సర్పంచ్ చుండూరు మరియమ్మ మాట్లాడుతూ, మహిళలు స్వచ్ఛభారత్ విషయంలో ప్రధాన భూమిక వహించాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లా వాసుదేవనాయుడు, ఏపీఎం శోభన్‌బాబు, పలు శాఖల అధికారులు, అంగన్‌వాడీలు, సచివాలయాల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జంపనిలో స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచ్ మరియమ్మ, అధికారులు, గ్రామస్తులు

కొల్లూరులో...

కొల్లూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ప్రజల వద్ద నుంచి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సర్పంచ్ దారా కిరణ్మయి ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల కలిగే అనార్థలను ప్రజలకు వివరించి నిరుపయోగంగా ఉన్న వ్యర్థాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఊహారాణి, కార్యదర్శి కోట శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, యానిమేటర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛరేపల్లెగా తీర్చిదిద్దుదాం : ఆర్డీవో

రేపల్లె, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ప్రజల కృషితో స్వచ్ఛ రేపల్లెగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. పురపాలకసంఘం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదామంటూ మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఆమె మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పారిశుధ్య కార్మికులకు అందజేయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు, తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, చైర్‌పర్సన్ కట్టా మంగా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్డీవో రామలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది

● పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు. స్వచ్ఛంధ్ర.. స్వర్ణాంధ్రలో భాగంగా తాలూకా ఆవరణ ప్రాంగణంలో పోలీస్, రెవెన్యూ సిబ్బంది రహదారులను శుభ్రం చేసి పిచ్చిమొక్కలను తొలగించారు. ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. పట్టణ సీఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కర్లపాలెంలో..

కర్లపాలెం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం సచివాలయంలో స్వచ్ఛాంధ్రా, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు శనివారం ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. పాలకేంద్రం వద్ద చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుందరమ్మ, సర్పంచ్ నక్క లలితకుమారి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సునీత, ఎంఈవో మనోరంజని తదితరులు పాల్గొన్నారు. నల్లమోతువారిపాలెంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి పంచాయతీ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేశారు. యూనిట్ ఇన్‌చార్జి మాడా శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు మునిపల్లె చిన్నా, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు గరిగంటి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

● పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛభారత్‌లో భాగంగా శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛదివాస్ కార్యక్రమాన్ని మండలంలోని మంతెనవారిపాలెం గ్రామపంచాయతీలో గ్రామసర్పంచ్ లక్ష్మంరాజు ఆదిలక్ష్మీ వెంకటపతిరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా డీఎల్‌డీవో సీహెచ్ విజయలక్ష్మి, తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో ఎ.ఏలీషాబాబు, సూపరింటెండెంట్ డి.మధుసూధనరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మంతెనవారిపాలెం సెంటర్ కూడలిలో మానవహారం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి కె.వసుంధరలక్ష్మి, వీఆర్వో నాగజ్యోతి, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగలను నియంత్రించిన మున్సిపల్ అధికారులు

బాపట్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సూర్యలంకరోడ్డులో ఓ చెట్టుపై ఉన్న తేనెటీగలు ఇటీవల పాదచారులపై దాడిచేసి 15 మందిని తీవ్రంగా కుట్టి ఆసుపత్రి పాలు చేశాయి. స్పందించిన కమిషనర్ జి.రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఆరోగ్యశాఖ వారి ద్వారా ప్రత్యేక పనివారలను పిలిపించి వాటిని నియంత్రించే విధంగా చర్యలు చేపట్టారు. కొండ తేనె తుట్టులకు మంటపెట్టి వాటిని తొలిగించారు. చెట్లపై ఉన్న ఈగలు మొత్తాన్ని కాల్చివేశారు.

బెస్తపాలెం రామాలయంలో అన్నదానం

బాపట్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని బెస్తపాలెంలో ఉన్న శ్రీకోదండరామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు వడ్డించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, నాయకులు ఎం.శేషకృష్ణ, చాపా సోమయ్య, కూటమినాయకులు పాల్గొన్నారు.

అపార్ కార్యక్రమంపై అవగాహన

కర్లపాలెం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం మండల విద్యావనరుల కేంద్రంలో విద్యాశాఖాధికారులు, సీఆర్‌పీలు, ఎంఐసీ కోఆర్డినేటర్‌లకు ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు అపార్‌పై శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. విద్యావనరుల కేంద్రానికి వచ్చే పాత్య, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ కిట్లను భద్రపరుచుకొనే విషయంపై ఎంపీడీవో పలుసూచనలు చేశారు.

● కర్లపాలెం మండల నల్లమోతువారిపాలెం ఎస్టీకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడలో భాగంగా శనివారం గర్భిణులకు పౌష్టికాహారం కూటమి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి మాడా శ్రీనివాసరావు, టీడీపీ, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

చెట్టుకు నిప్పు పెట్టిన అగంతకులు

● మూడు గంటల పాటు నిలిచిన వాహనాలు



రోడ్డుకు అడ్డంగా విరిగిపడిన చింత చెట్టు

వేమూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : తెనాలి-కొల్లూరు ప్రధాన రహదారిలో జంపని రాములమ్మ చెరువు వద్ద రోడ్డు మార్గంలో ఉన్న అతి పెద్ద చింత చెట్టుకు అగంతకులు నిప్పు పెట్టారు. దీంతో శనివారం ఉదయం 5 గంటల సమయంలో అగ్నికి చెట్టు కొమ్మలు కాలి రహదారిపై విరిగిపడ్డాయి. ఉదయం 8 గంటల తరువాత గ్రామస్తుల సహకారంతో గ్రామ పంచాయతీ వారు రోడ్డుపై పడిన కొమ్మలను తొలగింపజేశారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇటీవల కాలంలో ఒక్కొక్క చెట్టుకు నిప్పు పెట్టడం కాలిన కొమ్మలు విరిగిపోగానే వాటిని ఎవరి అనుమతి లేకుండా తరలించడం జరుగుతుంది. దీనిపై గ్రామ పంచాయితీ, ఆర్ అండ్ బీ శాఖ అధికారులు ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

పెద్దింటి తల్లి ఆలయానికి రూ.లక్ష విరాళం

చుండూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పెదగాదెలవర్రుకు చెందిన రిటైర్డ్ కల్నల్ కొల్లి ప్రసాదరావు, సుజాత దంపతులు తమ గ్రామ దేవత పెద్దింటి తల్లి ఆలయ కల్యాణ మంటప నిర్మాణం కోసం శనివారం రూ.లక్ష చెక్కును గ్రామ మాజీ సర్పంచ్ ప్రభావాణి రాహుల్ సాంకృత్యాయన్‌కు అందించారు. ప్రభావాణి మాట్లాడుతూ, ఈ గ్రామానికి చెందిన కల్నల్ ప్రసాదరావు వరద బాధితుల సహాయం కోసం గతంలో రూ.10 లక్షల సహాయం అందించారని తెలిపారు.



సంఘకాపరులతో కలిసి ర్యాలీ ప్రారంభిస్తున్న ఎఫ్‌డబ్ల్యుకోల్, మేజర్ వి.ఏసుపాదం తదితరులు

ఘనంగా రన్ ఫర్ జీసెస్ ర్యాలీ

బాపట్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ఈస్టర్ పండుగను పురస్కరించుకొని బాపట్లలో ఉన్న అన్ని సంఘాల పాస్టర్లతో కలిసి ఎఫ్‌డబ్ల్యుకోల్ ఆధ్వర్యంలో శనివారం రన్‌ఫర్ జీసెస్ ర్యాలీ నిర్వహించారు. ఆరాధన టీమ్‌వారు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని సూర్యలంకరోడ్డులోని ఇండేన్ గ్యాస్ గోదాం దగ్గర ఎస్ డబ్ల్యుకోల్, మేజర్ వి.ఏసుపాదంలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పురవీధులలో జెండాలు పట్టుకొని పాటలు పాడుతూ, నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో ఏసు జన్మించారని, అందరిని సమానంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలని, సేవతో ఉండాలని చెప్పిన కరుణామయుడు ఏసు ప్రభువు అని అన్నారు. సూర్యలంకరోడ్డు నుంచి జీబీసీ రోడ్డుకు చేరుకొని అంబేద్కర్ సర్కిల్, గడియార స్తంభం సెంటర్, పాత, కొత్తబస్టాండ్, టీచర్స్ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. తిరిగి సీబీజెడ్ చర్చి వద్దకు చేరుకొని ప్రార్ధనలతో ముగించారు. కార్యక్రమంలో డాక్టర్ కాగిత వరప్రసాదరావు, గేరా బెనర్జీ మీనన్, గేరా మణిభూషణ్, జి.జాన్‌వెస్లీ, చెల్లి అశోక్, బాపట్లజిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు జంగం ప్రవీణ్, జోగి నోవాహ్, గూడపాటి జాన్‌వెస్లీ, పవిత్రకుమార్, గుమ్మడి ఆనందబాబు, బెన్నీటీమ్, షాలెంరాజు, చేతన్, మిల్కి, దయాకర్, యూత్ సభ్యులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



సర్దార్‌గౌతులచ్చన్న విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తదితర నాయకులు

గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన సర్దార్ గౌతులచ్చన్న సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. గౌతులచ్చన్న 19వ వర్ధంతి కార్యక్రమాన్ని కొత్తబస్టాండ్ కూడలిలోని ఆయన విగ్రహం వద్ద శనివారం నిర్వహించారు. గౌడ్ సంఘం అధ్యక్షుడు, టీడీపీ నాయకుడు పరిశా రమేష్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కూటమినాయకులు, గౌడసంఘీయులు పెద్దఎత్తున పాల్గొని పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధునిగా బలహీనవర్గాల ప్రజల హక్కుల కోసం ఆయన పోరాడారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు బి.శివసాంబిరెడ్డి, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖరబాబు, జనసేన సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, పట్టణ, మండల టీడీపీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ముక్కామల సాంబశివరావు, గౌడసంఘ నాయకులు కర్పూరపు రామారావు, ఉప్పాల కృష్ణగౌడ్, తాతా చినబాబు, వెంకటనారాయణ, కందుల బాబు, శివబాబు, యార్లగడ్డ లక్ష్మీనారాయణ, జీవీఎల్ మోహన్‌గౌడ్, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావు, కూచిపూడి శ్యామ్ సుందర్, జి.గిరిజారాణి, బండి రామ్మూర్తినాయుడు, కేసన వేణుబాబు, సింహాద్రి సుందరరావు, అద్దంకి కోటేశ్వరరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

● వేమూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగు వర్గాల పోరాటజీవి సర్దార్ గౌతులచ్చన్న అని బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు అన్నారు. మండలంలోని బలిజేపల్లి గ్రామంలో శనివారం గౌతు లచ్చన్న వర్ధంతి నిర్వహించారు. టీడీపీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దొప్పలపూడి సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హాజరైన విజయబాబు మాట్లాడుతూ ఉద్యమాల నిప్పు కనిక లచ్చన్న అన్నారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు నిజాంపట్నం సత్యనారాయణ, గౌడ సంఘం అధ్యక్షుడు శివరామకృష్ణ, టీడీపీ కళా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పరిశ సాంబశివరావు, మాజీ ఎంపీటీసీ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, టీడీపీ యువ నాయకులు కోగంటి రాజేష్ తదితరులు పాల్గొని లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



రేపల్లెలో గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న టీడీపీ నాయకులు

● రేపల్లె, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి) : పేద బడుగు బలహీనవర్గాల ప్రజల అభివృద్ధి కోసం సర్ధార్ గౌతు లచ్చన్న ఎంతో పోరాటం చేశారని టీడీపీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి బీసీ నాయకులు జీవీ నాగేశ్వరరావు అన్నారు. లచ్చన్న వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక ఉప్పూడి రోడ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పెద్దగా విద్యాభ్యాసం లేకపోయినా సహాయ నిరాకరణోద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొర్రా సూర్యరాజు, దున్నా జయప్రద, దాసరి అమర్‌నాథ్, పల్లపట్ల షర్మిళ, కారుమూరు రవిబాబు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, బందారు విల్సన్, కేవీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

● భట్టిప్రోలు (కొల్లూరు), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని పెదపులివర్రు గ్రామంలో గౌతులచ్చన్న వర్ధంతి పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు అనగాని ఏడుకొండలు, ఆరేపల్లి సుబ్బారావు, పరిశా వెంకటేశ్వరరావు, గుంటూరు అర్బన్ గౌడ సంఘ మాజీ అధ్యక్షులు సుబ్బరామయ్య, బొర్రా గాంధీ, వాకా శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పీటీ చానల్‌కు నీరు విడుదల



నీటిని నింపుతున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ రఘునాథరెడ్డి

బాపట్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : వేసవిలో పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా జిల్లా అధికారులు చర్యలు చేపట్టారు. కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులు ముందస్తుగా కాల్వలకు నీరు విడుదల చేశారు. శనివారం పీటీ చానల్‌కు నీరు రావటంతో మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి సిబ్బందితో కలిసి ముందుగా ఏర్పాటు చేసిన మోటర్లతో నీటిని తోడి సమ్మర్ స్టోరేజి ట్యాంక్‌ను నింపుతున్నారు. ఈవిధంగా మూడురోజుల్లో సమ్మర్‌స్టోరేజి ట్యాంక్‌ను 24 అడుగులు నీటితో నింపుతామని కమిషనర్ జి.రఘునాథరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ కృష్ణారెడ్డి, ఏఈ ప్రసాద్, సిబ్బంది పాల్గొని పర్యవేక్షిస్తున్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

కర్లపాలెం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెంలో జాతీయ రహదారి పక్కన ఇటీవల నూతనంగా ప్రారంభించిన శ్రీషణ్ముఖ ఫ్యూయల్ స్టేషన్ (పెట్రోల్ బంక్) వద్ద శనివారం మజ్జిగ చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంకు ఎండీ పేరాల వెంకట సురేష్, వైసీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు ఎల్లావుల ఏడుకొండలు, వైస్ ఎంపీపీ పందరబోయన సుబ్బారావు, వైసీపీ జిల్లా కార్యదర్శి మందపాటి పరమానందకుమార్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన అవసరం

బాపట్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : అగ్నిప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని ఫైర్ ఆఫీసర్ వై.వెంకటేశ్వరరావు తెలిపారు. బాపట్ల ఏరియా వైద్యశాలలో శనివారం అగ్నిప్రమాదాల నివారణ వారోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బందితోపాటు రోగులకు కూడా కరపత్రాలు పంపిణీ చేసి అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



వేమూరులో చిన్నారుల అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు

స్త్రీల ఆర్థిక స్వావలంబనకు ఆలోచించే నాయకుడు చంద్రబాబు

● ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : స్త్రీల ఆర్థిక స్వావలంబన గురించి ఆలోచించిన మొట్టమొదటి నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. నియోజకవర్గంలో శనివారం పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఏడవ పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం నిర్వహించారు సీడీపీవో విజయలక్ష్మి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ముందుగా చిన్నారులకు అన్నప్రాసన జరిపి గర్భిణులకు సీమంతం నిర్వహించారు. గర్భిణులకు బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన వివిధ రకాల తినుబండారాల స్టాల్స్‌ను సందర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వచ్ఛంధ్ర.. స్వర్ణాంధ్ర ర్యాలీలో పాల్గొని ప్రతిజ్ఞ నిర్వహించారు. సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, డ్వాక్రా సంఘాల సృష్టికర్త చంద్రబాబు నాయుడు మహిళల ద్వారా ప్రతి కుటుంబంలో ఆర్థిక పరిపుష్టిని పెంచుతూ కోటీశ్వరులను చేయాలన్న ఆశయానికి తగిన విధంగా మహిళలు కూడా ప్రభుత్వానికి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. గత జగన్ ప్రభుత్వంలో మహిళ స్వావలంబనకు సంబంధించిన కార్యక్రమాలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి, ఎంపీడీవో శివన్నారాయణ, సీడీపీవో విజయలక్ష్మి, తహసీల్దార్ సుశీల, ఏపీఎం శోభన్, ట్రైనర్ సాధిక్ అలీ, వివిధ శాఖల అధికారులు, టీడీపీ శ్రేణులు, అంగన్‌వాడీలు, డ్వాక్రా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పోతుమర్రులో వీధి దీపాలు ప్రారంభం

పోతుమర్రు గ్రామానికి కాకుమాను వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యుల సౌజన్యంతో జంపని నుంచి పోతుమర్రు గ్రామం వరకు రెండు కి.మీ దూరం రూ.4 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వీధి దీపాలను ఎమ్మెల్యే ఆనందబాబు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, సర్పంచ్ మైనా, మార్కెట్ యార్డు చైర్మన్ పూర్ణకుమారి, మార్కెట్ యార్డు కార్యదర్శి అంజిబాబు, టీడీపీ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ హనీఫ్, రవి, గోసే రవి, అమ్మిశెట్టి కిషోర్‌బాబు పాల్గొన్నారు.

చట్టాలపై ఖైదీలు అవగాహన పెంపొందించుకోవాలి

రేపల్లె, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాల కారణంగా ఖైదీలుగా మారిన మీరు సత్ప్రవర్తనతో నడుచుకుని కుటుంబాలకు అండగా నిలవాలని సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక సబ్‌జైల్‌ను శనివారం సందర్శించారు. ఖైదీలకు ఆహార, మెడికల్ సదుపాయలు సరిగ్గా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా న్యాయవ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.రూపాశ్రీ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి.గీతాభార్గవి, సబ్ జైలు సూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వరరావు, ఖైదీలు పాల్గొన్నారు.

నేడు సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

కొల్లూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు మండల టీడీపీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు కొల్లూరు బస్టాండ్ సెంటర్‌లో పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నామని, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు విచ్చేయనున్నట్లు మురళీకృష్ణ తెలిపారు. మండల గ్రామాల్లోని టీడీపీ కూటమి నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహన ర్యాలీ, భారీ కేక్ కటింగ్ ఉంటుందని, అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న శివప్రసాద్

రేపల్లె, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి గర్భవతులకు, పిల్లలకు, బాలింతలకు అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శనివారం పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భవతులకు శ్రీమంతం, చిన్నపిల్లలకు పౌష్టికాహారం కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీలతో అందించే పౌష్టికాహారాన్ని తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మి, సీడీపీవో ఎం.సుచిత్ర, సూపర్‌వైజర్స్ మంజుల, నాంచారమ్మ, రజని, వెంకటరత్నం, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం దుకాణంలో చోరీ

చెరుకుపల్లి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి) : చెరుకుపల్లి మండలం రాంబొట్లవారిపాలెంలోని శ్రీకనకదుర్గ వైన్స్‌లో శుక్రవారం రాత్రి తాళాలు పగలకొట్టి సుమారు రూ.లక్ష నగదు అపహరించారని దుకాణ నిర్వాహకులు గోపిశెట్టి శివనాగేంద్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్ఐ అనిల్‌కుమార్ ఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

'సీపీఆర్ విధానంతో ప్రాణాలను కాపాడవచ్చు'

రేపల్లె, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి) : ఆకస్మాత్తుగా గుండెనొప్పి వస్తే సీపీఆర్ విధానంతో కొంతవరకు మేలు జరుగుతుందని లెఫ్టినెంట్ కల్నల్ మిలటరీ వైద్యులు డాక్టర్ అశోక్ అన్నారు. మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంసీఏ హాలులో గుండెజబ్బులకు సంబంధించి సీపీఆర్ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఆయన నిర్వహించారు. అనంతరం శిక్షణకు సంబందించిన సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంసీఏ కార్యదర్శి పరుచూరి శ్రీనివాసరావు, జీ.బాపారావు, రాజగోపాల్‌ప్రసాద్, డాక్టర్ వి.రామకృష్ణ పాల్గొన్నారు.

చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి : ఎంపీపీ

కొల్లూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ఐదు సంవత్సరాలు నిండిన చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంపీపీ డివి లలితకుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదయ్యేలా చూడాలన్నారు. జడ్పీటీసీ ఉదయభాస్కరి మాట్లాడుతూ, బాల్య వివాహాలు నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఈవోపీఆర్డీ ఊహారాణి, ఎంఈవోలు పులి లాజరు, ఎం.దేవరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సునీత, మాణిక్యం పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

నగరం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : కలియుగ దైవం శ్రీగిరిపురంలో వెలసిన స్వయంభు శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో క్షేత్రమాస శనివారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ కోశాధికారి యల్లాప్రగడ సీతాపతి అన్నారు. మే 16 నుంచి 21వ తేదీ వరకు వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం తుమ్మల గ్రామానికి చెందిన సీతారామ భక్తసమాజం భజన సంకీర్తన భక్తులను అలరింపజేసింది. ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల జగన్, మట్టా శ్రీను, మరకా సాయి, అంకమ్మరావు, దేవాలయ ప్రముఖ పొన్నపల్లి సత్యనారాయణ, ధర్మప్రచారకులు జంజనం హేమశంకరరావు, చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రెండు వరుసల్లో ప్రయాణించడంతో స్తంభించిన ట్రాఫిక్

గేటు పడితే అంతే సంగతులు

కారంచేడు రైల్వే గేటు వద్ద నిత్యం భారీగా స్తంభిస్తున్న ట్రాఫిక్

పేరాల(చీరాల), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పేరాల పరిధిలోని కారంచేడు రైలు గేటు వద్ద ట్రాఫిక్‌తో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ మార్గంలో నిత్యం వందల సంఖ్యలో భారీ, చిన్న, పెద్ద వాహనాలు తిరుగుతుంటాయి. అయితే ఇక్కడి రైలు మార్గంలో నిత్యం రైళ్ల రాకపోకలు అధికంగానే ఉంటుంటాయి. అలాగే కారంచేడు, పర్చూరుతో పాటు గేటు అవతలి వైపు నుంచి చీరాల, బాపట్లకు వచ్చే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. ఈక్రమంలో రైల్వే గేటు పడితే వాహనాలు కోకొల్లలుగా నిలిచి పోతున్నాయి. దీంతో ఎండలో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇదిలా ఉంటే మరి కొందరు ఆకతాయిలు రెండు వరుసల్లో వాహనాలు నడుపుతూ ట్రాఫిక్‌కు మరింత అసౌకర్యం కలిగిస్తున్నారు. దీంతో ప్రజలు, ఉద్యోగులు ట్రాఫిక్ సమస్యలతో సతమతమవుతున్నారు.

విలువలకు మూలస్తంభం నాగినేని



ప్రతిభామూర్తుల చిత్రపటాలకు పూల మాలల వేసి నివాళులర్పిస్తున్న సభ్యులు

అద్దంకిటౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : విలువల కోసం పదవులను, ఆస్తిపాస్తులను త్యజించిన రాజకీయ, సామాజిక విలువల మూలస్తంభం స్వాతంత్ర్య సరమయోధులు, అద్దంకి తొలి శాసనసభ్యుడు నాగినేని వెంకయ్య అని ఉపాన్యాసకులు, రిటైర్డ్ హెచ్‌ఎం కోట అంజమ్మ అన్నారు. శనివారం రాత్రి ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అద్దంకి ఆధ్వర్యంలో ప్రతిభామూర్తులు- మధురస్మృతులు 42వ సభ చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ సేవా సదన్‌లో విశ్రాంత ఉపాధ్యాయులు నిమ్మరాజు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా ప్రతిభామూర్తులు నాగినేని వెంకయ్య, సినీ నటులు గొల్లపూడి మారుతీరావు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజమ్మ మాట్లాడుతు ఆనాడు వెంకయ్య బలపరచడం వలనే నాకు తొలి శాసనసభ్యురాలిగా చోటు దక్కిందని కరణం బలరామకృష్ణమూర్తి అనేక సందర్భాలల్లో చెప్పారన్నారు. కార్యక్రమంలో ఉపన్యాసకులు చందలూరి నారాయణరావు, సంఘ అధ్యక్షుడు కోటయ్య, రిటైర్డ్ పీఈటీ నర్రా నాగేశ్వరరావు, నాగినేని రామకృష్ణ, మన్నం త్రిమూర్తులు, చప్పిడి వీ రయ్య, జ్యోతి చంద్రమౌళి, దేవపాలన, రామాంజనేయులు, డివియం సత్యనారాయణ, శ్రీనివాసరావు, బాబురావు, బ్రహ్మం, మస్తానరావు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

పాపాయిపాలెం(చీరాల), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి శనివారం మృతి చెందాడు. రెండవ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేటపాలెం మండలం పాపాయిపాలెంకు చెందిన దక్కుమళ్ల రమేష్(39)వడ్రంగి మేస్త్రి. ఈక్రమంలో గత బుధవారం రాత్రి పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా గ్రామం సమీపంకు చేరే సరికి ఎదురుగా చీరాల వైపు చాపల లోడుతో వస్తున్న లారీ ఇతడిని ఢీ కొంది. అప్పటి నుండి ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతునికి భార్య ఇరువురు సంతానం.

ఉపాధ్యాయులకు ఊరట

- తగ్గిన యాప్‌ల భారం
- ప్రత్యామ్నాయంగా ఒకటే ఏర్పాటు
- అందుబాటులోకి లీవ్ యాప్

ఒంగోలు విద్య, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు ఉపాధ్యాయులకు ఊరట లభించింది. ఎన్నికల సందర్భంగా యాప్‌ల భారాన్ని తగ్గిస్తామంటూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇప్పటికి అమలులోకి వచ్చింది. అన్నింటికీ ప్రత్యామ్నాయంగా ఒకే యాప్‌ను ప్రభుత్వం రూపొందించింది. లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్(లీప్) పేరుతో ప్రభుత్వం రూపొందించిన కొత్త యాప్ గత బుధవారం నుంచి ఉపాధ్యాయులకు అందుబాటులోకి వచ్చింది. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు లీప్ యాప్‌లోనే నమోదు చేయాల్సి ఉంది. పాఠశాలలకు సంబంధించిన అన్ని వివరాలను ఇక నుంచి అందులోనే నమోదు చేస్తారు. దీంతో టీచర్లపై పెనుభారం తప్పినట్లు అయింది.

సగం సమయం యాప్‌లకే..

గత ప్రభుత్వంలో విద్యాశాఖలో యాప్‌ల గోల టీచర్లను కలవరపెట్టింది. ప్రతి పనికి సంబంధించిన సమాచారం ప్రత్యేక యాప్‌లలో అప్‌లోడ్ చేయాల్సి రావడంతో టీచర్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. పాఠశాలలో ఉన్నంతసేపు ఎక్కువ టైం యాప్‌లతో సతమతమవుతూ బోధనకు సమయం కేటాయించలేక తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఉదయం అడుగుపెట్టింది మొదలు పాఠశాల ముగిసి బయటకు అడుగు పెట్టే వరకు యాప్‌లతో ఇబ్బందులు పడుతుండేవారు. యాప్‌ల భారం తగ్గించాలని టీచర్లు గగ్గోలు పెట్టినా అప్పట్లో వారి మొర ఆలకించిన నాథుడు లేరు. యాప్‌ల భారం ప్రధాన డిమాండ్‌తో ధర్నాలు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదు. పాఠశాలల్లో టీచర్లు, విద్యార్థుల హాజరు నమోదుకు యాప్, మధ్యాహ్న భోజనం వివరాల నమోదుకు ఒక యాప్, విద్యా కానుక వివరాల నమోదుకు ఒక యాప్, ఉపకార వేతనాల నమోదుకు మరొక యాప్, విద్యార్థుల మార్కుల నమోదు, మరుగుదొడ్ల పరిశుభ్రత ఇలా ప్రతి పనికి వేర్వేరుగా యాప్‌లు కావడంతో సమయమంతా వాటికే సరిపోయేది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో యాప్‌ల భారం తగ్గిస్తామని హామీ ఇచ్చి మాటనిలుపుకొంది. టీచర్లకు లీప్ యాప్ అందుబాటులోకి రావడంతో వారు ఊపిరిపీల్చుకున్నారు. మొదటి రోజు బుధవారం టీచర్లు తమ మొబైల్ నుంచి అటెండెన్స్ యాప్‌ను తొలగించి ప్లేస్టోర్ నుంచి లీప్ యాప్‌ను తమ మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేశారు. ప్రస్తుతం పాత లాగిన్, పాస్‌వర్డ్‌లతోనే హాజరు నమోదు చేయాలి. పాఠశాలకు సంబంధించి మిగిలిన యాప్‌లను కూడా తమ మొబైల్ నుంచి డిలీట్ చేసి వాటి లాగిన్ పాస్ వర్డ్‌లను మాత్రం భద్రపర్చుకోవాలి. ప్రస్తుతానికి అన్ని వివరాలను పాత లాగిన్, పాస్‌వర్డ్‌లతోనే లీప్ యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

టీచర్ల కేటాయింపు ఒకేలా ఉండాలి

ఒంగోలు విద్య, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): విద్యా సంస్కరణల్లో భాగంగా ఏర్పాటు చేస్తున్న పాఠశాలలకు టీచర్ల కేటాయింపు ఒకే విధంగా ఉండాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేవీజీకీర్తి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.వెంకట్రావు, ఎస్.లక్ష్మీనారాయణ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

సీఐ, ఏఎస్ఐ.. మధ్యలో వ్యాపారి

- అసలు గవర్నర్ వచ్చిన రోజు ఏం జరిగింది ?
- తీరంలో సీఐ, ఏఎస్సై మరో వ్యాపారితో ఉమ్మడిగా 2.50 ఎకరాల భూమి కొనుగోలు
- దాని విక్రయంలో ఎత్తుకు పైఎత్తు
- తారస్థాయికి కోల్డ్‌వార్
- ఆధిపత్య పోరులో దొంగలను ఆశ్రయించిన రెండు వర్గాల పోలీసులు
- అందులో ఓ బ్యాచ్‌ను పట్టుకునేందుకు చీరాలలో పాగా వేసిన తెలంగాణ పోలీసులు
- తీరంలో తెలంగాణ పోలీసులు, దొంగలకు మధ్య వివాదం
- వారిపై తిరగబడిన నేరస్థులు



వివాదాలకు తెరలేపిన తీరంలో స్థలం దాడుల్లో ధ్వంసమైన కారు

చీరాల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : నేను సీఐని, నేను లోకల్ (ఏఎస్ఐ)ని నేను చెప్పింది చేయాలి (సీఐ). లోకల్లో ఉండాలంటే నా మాటే వినాలి (ఏఎస్సై). నువ్వా ? నేనా ? సై. ఇది తీరంలో సీఐ, ఏఎస్ఐ, వ్యాపారికి మధ్య జరుగుతున్న కోల్డ్‌వార్. గతంలో ఆ సీఐ చీరాల సర్కిల్‌లో పనిచేసి ప్రస్తుతం జిల్లాలోనే మరో ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నారు. అలాగే ఆ ఏఎస్సై మాత్రం సుదీర్ఘ కాలంగా చీరాల పరిధిలోనే వివిధ స్టేషన్‌లలో పనిచేసి రూ.కోట్లకు పడగలెత్తారు. ఈక్రమంలో ఇద్దరు, మరో వ్యాపారితో కలిసికట్టుగా గతంలో ఇక్కడ సీఐ విధులు నిర్వహిస్తున్నప్పుడు పలు స్థలాల క్రయవిక్రయాలు జరిపారు. మూడు కాయలు.. ఆరు పువ్వులుగా వ్యాపారం సాగించారు. ఈ నేపథ్యంలో వాడరేవు తీరంలో ముగ్గురూ కలిసి 2.50 ఎకరాల భూమిని మూడు భాగాలుగా బినామీల పేరులతో కొనుగోలు చేసి అగ్రిమెంట్‌లు చేయించుకున్నారు. అయితే ఊహించని రీతిలో 167 ఏ జాతీయ రహదారి కూతవేటు దూరంలో ఉండడంతో భారీ ధరకు భూమి చేరింది. దీంతో కొనుగోలు చేసిన తొలి నాళ్లలో ఇద్దరూ ఉప్పు, పప్పు బాగానే పంచుకున్నారు కానీ ఆ భూమికి రెక్కలు రావడంతో అసూయలు ఏర్పడ్డాయి. పైగా సీఐ ప్రస్తుతం మరో ప్రాంతానికి తరలి వెళ్లడంతో ఆయన్ని మోసగించాలనే దురుద్దేశం పన్నిన ఏఎస్సై, వ్యాపారి భూమి అమ్మకానికి బేరం వచ్చినట్లు చెప్పి ధర తక్కువగా చూపించారు. అయితే గతంలో ఇక్కడ విధులు నిర్వహించి పట్టు సాధించిన సీఐ తన అనుయాయుల ద్వారా అసలు ధర తెలుసుకుని మిగిలిన ఇద్దరు తనను మోసగిస్తున్నట్లు పసిగట్టారు. దీంతో ఎత్తుకు పై ఎత్తు వేసి మిగిలిన ఇద్దరికీ తెలియకుండా తన భాగం భూమి వరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ దందా బయటపడడంతో ముగ్గురి మధ్యా కోల్డ్‌వార్ నడుస్తోంది.

బెడిసికొట్టిన ప్రహరీ గోడ

ఇదిలావుండగా సీఐ తన స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణానికి పూనుకున్నారు. ఈక్రమంలో దాని హద్దులకు సంబంధించి వివాదం నెలకొంది. స్థాయిని మరిచి కయ్యానికి కాలు దువ్వుకున్నారు. పగలు పెంచుకున్నారు. దీంతో సీఐ ఓ దొంగల ముఠాను, ఏఎస్సై మరో దొంగల ముఠాను ఆశ్రయించారు. గవర్నర్ పర్యటన ఒక వైపు ఉన్నప్పటికీ లెక్క చెయ్యలేదు. దాడులకు తెర లేపారు. దీంతో రంగంలోకి దిగిన రెండు వర్గాల నేరస్తులు భూమిలో వేర్వేరుగా ప్రహారీల ఏర్పాటుకు దిగారు. దొంగలు రెండు ముఠాలు చాలా దగ్గరి వారు కావడంతో వారు చేతులు కలుపుకుని బాయీబాయీ అంటే వివాదాన్ని విరమించారు. దీంతో ఆ సమీపంలోని కొబ్బరి చెట్ల కిందికి చేరుకొని మద్యం సేవిస్తున్నారు. దీంతో దొంగలను ఆశ్రయించిన ఇద్దరు పోలీసుల వ్యవహారం బెడిసికొట్టినట్లయింది.

తెలంగాణ పోలీసుల రాకతో చేతులు దాటిన వ్యవహారం

అంతవరకు గుట్టుగా సాగిన వ్యవహారం తెలంగాణ పోలీసుల రాకతో చేతులు దాటింది. నల్గొండ జిల్లా ములుగు స్టేషన్ పరిధిలో ఇక్కడ వైరానికి దిగిన ఓ వర్గం వారి కోసం అప్పటికే తెలంగాణ పోలీసులు చీరాలలో పాగా వేశారు. సెల్‌ఫోన్ లొకేషన్ ఆధారంగా మద్యం సేవించే ప్రదేశానికి చేరుకుని వారిని పట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అక్కడ మద్యం సేవిస్తున్న రెండు వర్గాల దొంగలు ఏకమై పోలీసులను ఎదుర్కొనే ప్రయత్నం చేశారు. దీంతో వాగ్వివాదం జరిగింది. పోలీసులు, దొంగల కార్లు కూడా ధ్వంసమయ్యాయి. ఎట్టకేలకు ఒక నిందితుడిని పోలీసులు పట్టుకుని ఘటనా స్థలం నుంచి వెళ్లిపోయారు. అయితే ఆ రోజు రాత్రి కొంచెం దూరంగా ఉన్న పొలాల్లో పలు కేసుల్లో నిందితుడైన ఈపూరుపాలెంకు చెందిన ఆరికట్ల మహేష్ రక్తపు మరకలు అంటిన చొక్కాతో తనపై ఈపూరుపాలెం, వేటపాలెం ఎస్సైలతో పాటు ఓ ఐడీ పార్టీకు చెందిన కానిస్టేబుల్ దాడికి పాల్పడ్డారని వీడియో వైరల్ చేసిన అనంతరం అదేరోజు రాత్రి బాపట్ల హాస్పిటల్లో చికిత్స తీసుకున్న వెంటనే డాక్టర్ల కళ్లుగప్పి పరారయ్యాడు. అసలు గుట్టు బయటకు పొక్కకుండా వివాదానికి తెరలేపిన ముగ్గురు సీఐ విధులు నిర్వహిస్తున్న చోటుకు వెళ్లి పంచాయితీ చేసుకున్నారు.

పోలీస్ శాఖపై విమర్శలు

నేరాలను నియంత్రించాల్సిన పోలీసులే నేరగాళ్లను ఆశ్రయించి కయ్యాలకు సాక్షాత్తు గవర్నర్ కార్యక్రమం రోజే కాలు దువ్వడంతో పోలీసు అధికారులపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాయకులను, అధికారులను ప్రసన్నం చేసుకోవడంలో ఆ ఏఎస్సై దిట్టగా మారి చెలామణీ చేస్తుండడంపై పెదవి విరుస్తున్నారు. గతంలో ఇతను ఓ నకిలీ డాక్యుమెంట్‌ను సృష్టించి లక్షల్లో దగాకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రియల్ వ్యాపారాలపై దృష్టి సారించడంతో పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం ఉండేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఒంటరి మహిళలే లక్ష్యం

- రెండు జిల్లాల్లో పలు దొంగతనాలు
- ఇద్దరు నిందితుల అరెస్టు
- డీఎస్పీ మొయిన్



కేసు వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ మొయిన్, ట్రైనీ డీఎస్పీ అభిషేక్ తదితరులు

మేదరమెట్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ఒంటరి మహిళలు కనిపిస్తే చాలు, వారి మెడలో బంగారు గొలుసులను తెంపడం ఒక ఎత్తయితే.. బైక్‌పై రెడీగా ఉండడం మరో ఎత్తు .. ఇద్దరు జతకలిసి బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో మహిళల మెడలో చైన్‌లను దొంగిలించడంతో పాటు మోటార్ సైకిళ్లను కూడా చోరీ చేశారు. ఈ నెల 1వ తేదీన తిమ్మనపాలెంలో ఒంటరిగా ఉన్న మహిళ మెడలో బంగారు గొలుసును తెంపుకెళ్లారు. శనివారం చీరాల డీఎస్పీ మొయిన్ మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి చైన్, బైక్‌ల చోరీలు, దొంగల వివరాలను వెల్లడించారు. 2024 జూన్‌లో మేదరమెట్లలో మరో మహిళ మెడలో చైన్‌లు తెంపుకెళ్లారు. ప్రకాశం జిల్లా కొత్తపట్నంకు చెందిన దర్శనాల ఏడుకొండలు మహిళల మెడలలో చైన్‌లు దొంగిలించడంలో దిట్ట కాగా, ఈతముక్కలకు చెందిన బైక్ మెకానిక్ షేక్ హషీద్. వీరిద్దరూ గతంలో పలు దొంగతనాల్లో ముద్దాయిలు. వీరిద్దరూ మోటర్ సైకిల్‌పై తిరుగుతూ ఒంటరిగా మహిళలు కనిపిస్తే వారి మెడలోని చైన్‌లను దొంగిలించేవారు. ఎఫ్ జడ్ వంటి వేగంగా వెళ్లే బైకులను కూడా వీరు దొంగతనం చేశారు. మేదరమెట్లలో జరిగిన దొంగతనంపై ఎస్పీ తుషార్ డూడీ, అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, మేదరమెట్ల ఎస్ఐ షేక్ మహమ్మద్ రఫీ, కొరిశపాడు ఎస్ఐ వై.సురేష్, జె.పంగులూరు ఎస్ఐ డీ వినోద్‌బాబు సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.

మేదరమెట్ల ఎస్ఐ షేక్ మహమ్మద్ రఫీ 20 రోజుల పాటు దొంగలను పట్టుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేశారు. ఇటువంటి దొంగతనాలు ప్రకాశం జిల్లాలో ఎక్కడ జరిగాయో తెలుసుకొని విచారించారు. సీసీ ఫుటేజీలను పరిశీలించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎట్టకేలకు ఇద్దరు దొంగలను మేదరమెట్ల ఫైలాన్ సెంటర్‌లో పట్టుకున్నారు. వీరి నుంచి ఐదు చైన్‌లతో పాటు 126 గ్రాముల బంగారు వస్తువులు, యమహా ఎఫ్ జడ్ బైక్, మరో మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. గతంలో వీళ్లు చీమకుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో 3, టంగుటూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 1, కొత్తపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో 1, ఒంగోలు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2 దొంగతనాలు చేశారు. వీరు చెడు వ్యసానాలకు బానిసలై దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. దర్శనాల ఏడుకొండలు ఇక్కడ దొంగతనాలు చేసి కడప జిల్లా పోరుమామిళ్లలో విలాస వంతంగా డబ్బులు ఖర్చు చేస్తున్నాడు. కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, మేదరమెట్ల ఎస్ఐ షేక్ మహమ్మద్ రఫీ, కొరిశపాడు ఎస్ఐ వై.సురేష్, జె. పంగులూరు ఎస్ఐ డి. వినోద్‌బాబు, ఐటీ - కోర్ ఎస్ఐ నాయబ్ రసూల్, కానిస్టేబుల్స్ తిరుపాలు, సురేష్, ఎన్. రమేష్‌ను ఎస్పీ తుషార్‌డూడీ, చీరాల డీఎస్పీ మొయిన్ అభినందించడంతో పాటు వారికి నగదు రివార్డులను అందజేశారు.

రిసార్టులకే ఓటు

(7వ పేజీ తరువాయి)

ప్యాకేజీతో ఆకర్షిస్తున్నాయి. రిసార్టు అద్దె కాకుండా ప్రత్యేకంగా వీటి కోసం చార్జ్ చేస్తున్నారు. ఈ ప్యాకేజీ రేటు అతిధుల సంఖ్యను బట్టి రూ.25,000 నుంచి రూ.5,00,000 వరకు ఉంది. చివరి మూడు నెలల్లో రిసార్టులు వేదికగా బాపట్ల, చీరాల ప్రాంతాలలో దాదాపు 400 మినీ ఫంక్షన్లు జరగ్గా అధిక శాతం రూ.50,000 నుంచి లక్షలోపు ఉన్న ప్యాకేజీలు కావడం గమనార్హం. వారిచ్చే ప్యాకేజీలోనివి కాకుండా అదనంగా అలంకరణలు, ఫుడ్‌మెనూ మార్చుకోవాలంటే మరింత ఖర్చు పెట్టాల్సిందే. ఇలా జరిగే మినీ వేడుకల్లో దాదాపు సగం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని వారివే కావడం గమనార్హం. తీరప్రాంతంలో రిసార్టులు అంటే గతంలో గదుల వరకే పరిమితమయ్యేవి. కానీ ఇప్పుడు పిల్లలకు ఆట వస్తువులు మొదలుకుని స్విమ్మింగ్ పూల్ సౌకర్యం ఎన్నో అధునాతన సదుపాయాలు అక్కడ అందుబాటులోకి వచ్చాయి. గదుల ఆక్యుపెన్సీ ఇద్దరి నుంచి ముగ్గురి వరకే ఉంటుంది. కానీ పదిహేను మంది వరకు ఒకే చోట సేదతీరేలా హాల్ లాంటి గదులను కూడా తీర ప్రాంతంలో అందుబాటులోకి తెస్తున్నారు. ముఖ్యంగా పిల్లల కోసం అయితే పిల్లల పార్కులు ఏర్పాటు చేస్తున్నారు. ఓ మినీ ఎగ్జిబిషన్‌ను తలపించేలా అవి ఉంటున్నాయి.

పంట దిగుబడి తగ్గడంవల్లే ఆదాయం పడిపోయింది

'ఆంధ్రజ్యోతి' కథనంపై ఏఎంసీ సెక్రటరీ వివరణ

పర్చూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మిచాంగ్ తుఫాన్ కారణంగా గత ఏడాది పంట దిగుబడులు తగ్గడం, శనగల విక్రయాలు పూర్తి స్థాయిలో జరగక పోవడవంవల్లే మార్కెట్ ఫీజు వసూలు లక్ష్యం చేరుకోలేక పోయినట్లు పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ తిరుపతి రాయుడు శనివారం ప్రకటనలో తెలిపారు. కోల్డ్ స్టోరేజీల్లో నిల్వలు ఎక్కువ పరిమాణంలో ఉన్నాయన్నారు. లక్ష్యానికి ఆమడ దూరంలో పర్చూరు మార్కెట్ కమిటీ కథనంపై ఆయన వివరణిచ్చారు.

నేడు చంద్రబాబు పుట్టిన రోజు

జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

అద్దంకి, ఏ ప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : సీఎం చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా అద్దంకి 5వ వార్డు రాజీవ్‌నగర్ తెలుగు యువత ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు జిల్లా సాయి క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందని తెలుగుయువత నాయకులు వడ్డవల్లి పూర్ణచం ద్రరావు తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ ను యువనేత గొట్టిపాటి హర్షవర్దన్ ప్రారంభిస్తారని తెలిపారు. అద్దంకి లోని టీడీపీ కార్యాలయంలో చ్రందబాబు పుట్టిన రోజు వేడుకలు జరుగుతాయని టీడీపీ పట్టణ అధ్యక్షుడు చిన్ని శ్రీనివాసరావు తెలిపారు.

నేడు బీచ్ కబడ్డీ పురుషుల జిల్లా జట్టు ఎంపిక

చినగంజాం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ఎంఎస్ఆర్ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం సాయంత్రం 3గంటలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా పురుషుల బీచ్ కబడ్డీ జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కుర్రా భాస్కరరావు, వై.పూర్ణచంద్రరావులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు కోచ్ ఎం.గిరిబాబు(9700600996)ని సంప్రదించాలని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు శిక్షణ అనంతరం కాకినాడలో మే 2 నుంచి 4వ తేదీ వరకు జరిగే అంతర్ జల్లాల 12వ బీచ్ కబడ్డీ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు.

వైసీపీ నేత గ్రానైట్ ఫ్యాక్టరీలో తనిఖీలు

2300 ఎలక్ట్రానిక్ డిటోనేటర్‌లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

బల్లికురవ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ నేత దాసం హనుమంతరావుకు చెందిన, మూసి వేసి ఉన్న ప్రసన్నాంజనేయ గ్రానైట్ ఫ్యాక్టరీలో నిల్వ ఉంచిన నిషేధిత బ్లాస్టింగ్ ఎలక్ట్రానిక్ డిటొనేటర్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని కొణిదెన రెవెన్యూ పరిధిలో ఉన్న మార్టూరు మండలం నాగరాజుపల్లికి చెందిన వైసీపీ నేత దాసం హనుమంతరావుకు చెందిన గ్రానైట్ ఫ్యాక్టరీలో నిషేధిత బ్లాస్టింగ్ ఎలక్ట్రానిక్ డిటొనేటర్‌లు నిల్వ ఉంచారు.

సంతమాగులూరు సీఐ వెంకటరావు, బల్లికురవ ఎస్సై నాగరాజు, ఆర్ఐ పోతురాజు, వీఆర్‌వో సాయి శనివారం తనిఖీలు చేశారు. ఈ దాడులలో 2300 బ్లాస్టింగ్ ఎలక్ట్రానిక్ డిటొనేటర్‌లు ఒక వాహనం లో నిల్వ ఉంచినట్లు గుర్తించి స్వాధీనం చేసుకొని బల్లికురవ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కనీస నిబంధనలు కూడా పాటించకుండా పేలుడు పదార్థాలను క్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో తనిఖీలు చేసినట్లు తెలుస్తుంది. ఈ కేసులో దాసం హనుమంతరావు, దాసం వీరాంజనేయులుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రాజకీయ కుట్రేనా?

మాజీ మంత్రి కాకానితో సంబంధాలపై ఆరా

మార్టూరు వైసీపీ నేత గోడౌను, ఫ్యాక్టరీలో భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం

పరారీలో పలువురు వైసీపీ నేతలు

ఉలిక్కిపడ్డ మార్టూరు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

వైసీపీ నేత గోదాము, ఫ్యాక్టరీలలో భారీగా పేలుడు పదార్థాలు నిల్వ ఉంచటం వెనుక రాజకీయ కుట్ర ఉందన్న అనుమానాలపై పోలీసు దర్యాప్తు ప్రారంభమైంది. ముఖ్యంగా ఈ పేలుడు పదార్థాలు నిల్వ ఉంచిన వైసీపీ నేతకు మైనింగ్ కేసులో పోలీసులకు దొరకకుండా తిరుగుతున్న మాజీ మంత్రి కాకాని గోవర్ధనరెడ్డికి ఉన్న సంబంధాలపై ఆరాతీయటం ప్రారంభించారు. గ్రానైట్ వ్యాపారం ముసుగులో భారీగా పేలుడు పదార్థాలను అక్రమంగా నిల్వ ఉంచిన ఆ నాయకుడు గతంలో పలు కేసులలో నిందితుడిగా ఉన్న నేపథ్యంలో తాజా ఘటన మార్టూరు, బల్లికురవ ప్రాంత గ్రానైట్ వ్యాపారులనే కాక యావత్తు పర్చూరు నియోజకవర్గ ప్రజానీకాన్ని ఉలికిపాటుకు గురిచేసింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మార్టూరు, బల్లికురవ ప్రాంతాలలో వైసీపీ నాయకుల గోదాములు, ఫ్యాక్టరీలలో భారీగా పేలుడు పదార్థాలు నిల్వ ఉంచినట్లు బాపట్ల జిల్లా ఎస్పీకి నిఘా విభాగం నుంచి సమాచారం అందింది. ఆయన పకడ్బందీగా పోలీసులను రంగంలోకి దించి శనివారం సదరు వైసీపీ నేత గోదాములు, ఫ్యాక్టరీలపై దాడులు నిర్వహించారు. నాగరాజుపల్లి పరిధిలో గోదాములోను, బల్లికురవ వద్ద అతనికున్న గ్రానైట్ ఫ్యాక్టరీలోను భారీగా పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. టన్నుల కొద్దీ బయటపడటంతో పోలీసులు కూడా ఆశ్చర్యపోయ్యారు. అనుమతులు లేని శక్తివంతమైన పేలుడు పదార్థాలు నిల్వ ఉన్నాయని తనిఖీ చేసిన అధికారులు ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. దీంతో రాష్ట్ర, జిల్లా స్థాయి పోలీసు అధికారులు రంగంలోకి వచ్చి మొత్తం వ్యవహారంపై దర్యాప్తు చేపట్టారు. ఆ గోదాము, ఫ్యాక్టరీలకు యజమానిగా ఉన్న హనుమంతరావు వైసీపీలో కీలక నేతగా ఉన్నారు. పార్టీ పెద్దల అండతో గతంలో పేలుడు పదార్థాల వ్యాపారం అక్రమంగా నిర్వహించారన్న ఆరోపణలున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా సదరు అక్రమ వ్యాపారం జోరుగానే సాగుతోంది. ఈ నేపథ్యంలో నిఘా విభాగం నుంచి సమాచారం మేరకు పోలీసులు రంగప్రవేశం చేసి టన్నులకొద్దీ పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

ముమ్మర దర్యాప్తు

కాగా గ్రానైట్ క్వారీలకు అవసరమైన జిలిటెన్ స్టిక్స్ నిల్వ ఉంచేందుకు ఉన్న అనుమతికి మించి పెద్దమొత్తంలో వారు నిల్వ ఉంచటం ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ పేలుడు పదార్థాలను నిల్వ ఉంచినట్లు తేటతెల్లమైంది. దీంతో పోలీసులు మొత్తం వ్యవహారంపై దర్యాప్తునకు రంగంలోకి దిగారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు అధికారులు కూడా రంగంలోకి వచ్చారు. ఈ పేలుడు పదార్థాలు నిల్వ ఉంచిన వైసీపీ నేతకు నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి కాకానితో సంబంధాలు ఉన్నాయన్న అనుమానాలు ఉన్నాయి. మరో వైపు పదిరోజుల క్రితం మాజీ మంత్రి, ఆ జిల్లా వైసీపీ అధ్యక్షుడైన మేరుగ నాగార్జున అకస్మాత్తుగా మార్టూరు వచ్చారు. ప్రస్తుత కేసులో నిందితునిగా ఉన్న హనుమంతరావు లాడ్జికి సమీపంలో ఒక ప్రైవేటు ఆఫీసులో గంటలకొద్దీ తిష్టవేశారు. ఆ కార్యక్రమానికి పర్చూరు వైసీపీ ఇన్‌చార్జి కూడా హాజరుకాలేదు. దీంతో మాజీమంత్రి నాగార్జున అకస్మాత్తుగా అంత రహస్యంగా ఎందుకు వచ్చినట్లు అన్న అనుమానాలపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. మైనింగ్ మాఫియా ఆరోపణలపై మాజీ మంత్రి కాకాని పరారీలో ఉండగా నాగార్జున మార్టూరుకు ఆకస్మికంగా వచ్చి హనుమంతరావుతో సమావేశమై వెళ్లారు. ప్రస్తుతం పేలుడు పదార్థాలు నిల్వ ఉంచిన వైసీపీ నేతకు, కాకానితో ఉన్న సంబంధాలు కూడా వెల్లడికావటంతో పోలీసులు ఆ వైపు లోతుగా దర్యాప్తు ప్రారంభించారు.

తల్లిదండ్రులకు పరీక్ష!

- రేపు చీరాల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్లో 6వ తరగతికి ప్రవేశ పరీక్ష
- ప్రకాశం, బాపట్ల, గుంటూరు, పల్నాడు, ఏలూరు జిల్లాల నుంచి సుమారు 167 మంది హాజరయ్యే అవకాశం
- కనీస వసతులు కరువు
- రోడ్ల వెంట చెట్ల నీడే దిక్కు
- ఏటా ఎండా కాలంలో అవే ఇక్కట్లు
- ఈసారైనా సౌకర్యాలు కల్పిస్తారా?





జాతీయ రహదారిలోని చెట్ల నీడలో కూర్చున్న తల్లిదండ్రులు (ఫైల్)

చీరాల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : చీరాల పరిధిలోని జాతీయ రహదారిలో వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూల్లో సోమవారం 6వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు చిన్నారులను తీసుకువచ్చే తల్లివండ్రులకు అగ్ని పరీక్షలు ప్రారంభంకానున్నాయి. పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగనుండగా అధికారులు సంబంధిత హాల్ టికెట్‌తో స్కూల్ వద్దకు 8 గంటలకే చేరుకుని ఆయా ప్రాసెస్ చేసుకోవాలని ఇప్పటికే సూచించారు. ఈ నేపథ్యంలో ఉదయం నుంచే పరీక్ష కేంద్రానికి గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పల్నాడు, ఏలూరు జిల్లాల నుంచి సుమారు 167 మంది చిన్నారులతో త్లిదండ్రులు పరీక్ష కేంద్రానికి చేరుకునే అవకాశం ఉంది. అయితే దూర ప్రాంతాల నుంచి పరీక్షకు చిన్నారులను తీసుకువచ్చిన తల్లిదండ్రులకు పాఠశాల సమీపంలో అధికారులు నిలువ నీడ కూడా ఏర్పాటు చేయడం లేదు. తాగు నీటి సౌకర్యం కూడా కల్పించడం లేదు. ఈక్రమంలో స్కూల్ సమీపంలో ఎర్రటి ఎండలో బతుకు జీవుడా అంటూ తల్లిదండ్రులు ఏటా ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన చెందుతున్నారు. సమీపంలో చిన్నపాటి దుకాణాలు కూడా లేక తాగునీరు లేక అల్లాడుతున్నారు. చేసేది లేక పిల్లలు పరీక్ష రాసి తిరిగి వచ్చేవరకూ ఎండను తట్టుకుంటూ రోడ్ల వెంట ఉన్న చెట్ల నీడలో నిరీక్షిస్తున్నారు. ఈక్రమంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి కనీసం పరీక్ష కేంద్రానికి కాస్త దూరంగా ఒక చిన్న షామియానాను, తాగునీటి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతయినా ఉంది. సంబంధిత అధికారులు కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయకుండా విద్యార్థుల తల్లిదండ్రులపై ఇంత చిన్నచూపు చూడడంపై సర్వత్ర విమర్శలు విన్పిస్తున్నాయి. ఏటా మాదిరిగానే ఏ సారి కూడా రేపు పరీక్షలు జరుగనున్నాయి. అయితే ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా కనీసం జిల్లా యంత్రాంగమైనా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే తల్లిదండ్రుల సమస్యలను పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

144 సెక్షన్ అమలులో ఉంటుంది

పరీక్ష సమయంలో పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుంది. వాస్తవానికి అక్కడ ఎవరూ ఉండకూడదు. పైగా తల్లిదండ్రుల పరిస్థితులపై మాకు ఎటువంటి ఆదేశాలు లేవు. అయితే పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల కోసం తగిన జాగ్రత్తలు తీసుకుంటాం. వారికి వసతులు కల్పిస్తాం.

- జె సరళ, ప్రిన్సిపాల్, ఏపీ మోడల్ స్కూల్, చీరాల



ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు, సిబ్బందికి కరపత్రాలను అందజేస్తున్న అగ్నిమాపక అధికారి వెంకట్రావు, సిబ్బంది

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం

అద్దంకి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి వెంకట్రావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శనివారం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో అగ్నిమాపక అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలను వివరించారు. వైద్యులు డాక్టర్ శరత్‌కుమార్, డాక్టర్ వాహిల చౌదరి, డాక్టర్ వెంకట్‌కిరణ్, డాక్టర్ తేజస్వి, ప్రతాప్ కుమార్, అగ్నిమాపక సిబ్బంది రామస్వామి, శ్రీహరి, రమణయ్య, ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

సరిహద్దు డొంకలో కట్టల పరిశీలన

నోటీసులకు తహసీల్దార్ ఆదేశం



చందలూరు, కొణికి గ్రామాల మధ్య సరిహద్దు డొంకలో ఆటంకంగా ఉన్న కట్టలను పరిశీలిస్తున్న తహసీల్దార్ సింగారావు

పంగులూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందలూరు గ్రామానికి తూర్పు వైపున పంట పొలాల నుంచి వర్షపు నీరు వెళ్లేందుకు అడ్డుగా కొణికి రైతులు సరిహద్దు డొంకలో వేసిన కట్టలను తహసీల్దార్ సింగారావు శనివారం పరిశీలించారు. చందలూరు గ్రామ రైతులు కసుకుర్తి సత్యనారాయణ మరికొందరు రైతులు సర్వే నెంబరు 819లో చందలూరు రెవిన్యూ పరిధిలో ఉన్న సరిహద్దు డొంకలో కొణికి రైతులు వేసిన కట్టలతో తమ పొలాలలోని వర్షపు నీరు ముందుకు పోయే పరిస్థితి లేదని, ముంపుతో తమ పొలాలకు నష్టం వాటిల్లుతుందని, కట్టలు తొలగించాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో తహసీల్దార్, సర్వేయర్ సురేష్ డొంకలో వేసిన కట్టలను పరిశీలించారు. సంబంధిత రైతులకు నోటీసులు జారీ చేయాలని సర్వేయర్, వీఆర్వో పరవురామిరెడ్డిని ఆదేశించారు. వీరి వెంట గ్రామ సర్వేయర్ నాగార్జున, రైతులు పాల్గొన్నారు.

సత్యనారాయణ రచనలు అభినందనీయం



గ్రంథావిష్కరణ సభలో పాల్గొన్న ప్రముఖులు

ఇంకొల్లు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : రాడికల్ హ్యూమనిస్టు సెంటర్ అధ్యక్షుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు మేడూరి సత్యనారాయణ రచనల ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమని వక్తలు అన్నారు. మండలంలోని పావులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సత్యనారాయణ రచించిన జీవపరిణామ వింతలు - విడ్డూరాలు గ్రంథాన్ని చిలుకూరి హనుమంతరావు శనివారం ఆవిష్కరించారు. ఇప్పటివరకు 70 పుస్తకాలను రాశారని కొనియాడారు. కార్యక్రమలో బాపట్ల హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి కాకి రాజశేఖర్, మండలంలోని ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని సత్యనారాయణను సన్మానించారు.

పౌష్టికాహారంపై అవగాహన

బల్లికురవ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : గర్భిణి అయినప్పటి నుంచి పుట్టిన బిడ్డకు రెండేళ్ల వచ్చే వరకు ఉన్న వెయ్యి రోజుల సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని తహసీల్థార్ రవినాయక్ సూచించారు. శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార పక్షోత్సవం పోషణ్ పక్వాడాపై ప్రత్యేక సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహింరు. ఈ సందర్భంగా పౌష్టికాహారంతో తీసుకోవడం వల్ల కలిగే లాభాల గురించి తల్లుకు వివరించారు. కార్యక్రమం లో సూపర్ వైజర్లు విజయనిర్మల, సలోమి పాల్గొన్నారు.

ఉపాధి పనులకు కూలీల సంఖ్య పెరగాలి

బల్లికురవ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులకు కూలీల సంఖ్య పెరగాలని లేకుంటే సిబ్బందిపై చర్యలు తప్పవు అని ఆశాఖ ఏపీడీ కోటయ్యనాయక్ పేర్కొన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలంలో ఉపాధి సిబ్బంది, అన్ని గ్రామాల క్షేత్ర సహాయకులతో సమావేశం జరిగింది. సోమవారం నుంచి రోజూ అయిదు వేల మంది కూలీలు పనులకు రావాలని ప్రత్యేక ప్రణాళిక ద్వారా కూలీలను పనులకు రప్పించాలన్నారు. కూలీలకు రోజు వారీ కూలీ రూ.3 వందల వరకు చెల్లిస్తున్నామని తెలిపారు. అలానే వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని ఉదయం 6 గంటల 10 గంటల వరకే కూలీలతో పనులు చేయించాలన్నారు. పశువులకు మంజురైన నీటి తొట్టులను వెంటనే పూర్తి చేయించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి ఏపీవో రమాదేవి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత







అద్దంకి పోలీస్ స్టేషన్ ఆవరణలో పాదులు చేస్తున్న సీఐ సుబ్బరాజు, శింగరకొండపాలెం సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సింగయ్య, పర్చూరు ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీవో, సిబ్బంది, విద్యార్థులు

ఘనంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర

అద్దంకి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని సీఐ సుబ్బరాజు అన్నారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో పరిసరాలను శుభ్రం చేశారు. ఈ క్రమంలో అద్దంకి పోలీస్ స్టేషన్ ఆవరణను సీఐ సుబ్బరాజు ఆధ్వర్యంలో సిబ్బంది పిచ్చి మొక్కలను తొలగించటంతో పాటు మొక్కలకు పాదులు చేశారు.

అద్దంకిటౌన్ : స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో బత్తిన సింగయ్య అన్నారు. శనివారం శింగరకొండపాలెం సచివాలయంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ ఆర్‌వీఎస్ ప్రసాదరావు, సర్పంచ్ వై.తిరుపతయ్య, ఏపీవో కోటేశ్వరరావు, సెక్రటరీ చెన్నయ్య, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే మైలవరం జడ్పీ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి గ్రామంలో అ వగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ-వ్యర్థాలతో పర్యావరణానికి హాని

పంగులూరు : ఈ వ్యర్థాలతో పర్యావరణానికి కలిగే హానిని సమాజంలోని ప్రతి వ్యక్తి గుర్తించాలని తహసీల్దార్ సింగారావు, ఎంపీడీవో స్వరూపారాణి అన్నారు. పంగులూరులో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. వీధుల్లో తిరిగి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ సుమంత్, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివయ్య, గుడిపూడి రామారావు, కార్యదర్శి రాంబాబు, సంధ్యారాణి, కార్యాలయ, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

పర్చూరు : ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని మండలం ఉప్పుటూరు హోమియో వైద్యుడు దాసరి చంద్రశేఖర్ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎలక్టానిక్ వ్యర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్, డిప్యూటీ తహసీల్దార్, సిబ్బంది పాల్గొన్నారు. కారంచేడులో ఎంపీడీవో నేతాజీ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఇంకొల్లు : ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్‌ల వద్ద స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్ఐ సురేష్ పాల్గొన్నారు.

చినగంజాం : చెత్త, నిషేధిత ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా ఉండాలన్నందే స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ లక్ష్యమని తహసీల్దార్ జె.ప్రభాకరరావు, ఎంపీడీవో ఏ.శ్రీనివాసమూర్తి అన్నారు. స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు.

యద్దనపూడి,(మార్టూరు) : యద్దనపూడి మండలం పూనూరులో స్వచ్ఛాంధ్రపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. సచివాలయం నుండి ప్రారంభించిన ర్యాలీ మెయిన్ సెంటరు వరకు నిర్వహించారు. అనంతరం ప్రధాన సెంటరులో మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రకాష్‌రావు, ఇన్‌చార్జి ఎంపీడీవో టీ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి భాగ్యరాజా పాల్గొన్నారు.

బల్లికురవ : పరసరాలు పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తామని ఎంపీడీవో కుసుమకుమారి తెలిపారు. శనివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. నాలుగురోడ్ల జంక్షన్‌లో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీలక్ష్మీ, ఈవోపీఆర్డీ సుమతి, డిప్యూటీ తహసీల్దార్లు రవికుమార్, ప్రహర్ష, సర్పంచ్ అంజిబాబు, కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



టీటీడీ నుంచి వచ్చిన పూజా సామగ్రిని అందజేస్తున్న టీటీడీ ప్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణ, నాగేశ్వరరావు

ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే స్నేహభావం పెంపొందుతుంది

అద్దంకి,ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక కార్య క్రమాల నిర్వహణ తో స్నేహభావం పెంపొందుతుందని టీటీడీ ప్రోగ్రాం ఆఫీసర్ రావినూతల రామకృష్ణ అన్నారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మండలంలోని కొంగపాడు కోదండ రామాలయంలో శనివారం సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 100 మంది మహిళాభక్తులు పాల్గొన్నారు. టీటీడీ నుంచి వచ్చిన పసుపు, కుంకుమ, అమ్మవారి రూపులు, కంకణాలు, అక్షింతలు టీటీడీ ప్రోగ్రాం ఆఫీసర్ రావినూతల రామకృష్ణ, టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు నీలకంఠం వెంకటేశ్వర్లు, మాదాల దానయ్య, పుట్లా వీరాంజనేయులు,పెద్దిశెట్టి వెంకటా ద్రి,అల్లంనేని కాశయ్య, నర్రా బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

వాసవీమాతకు ప్రత్యేక పూజలు



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

పేరాల(చీరాల), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పేరాల శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి బాలాలయ ప్రవేశ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం నుంచి ఆదివారం వరకు జరుగే కార్యక్రమాల్లో భాగంగా శనివారం అర్చన, విశేషార్చన, మహాగణపతి పూజ, అకల్మష హోమం, కుంకుమార్చన, తీర్థప్రసాదాలను నిర్వహించారు. దీంతో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో పాటు, చిత్ర ప్రదర్శన నిర్వహించారు.



పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న న్యాయాధికారి శాంతి

జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్ష

పర్చూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు కోర్టు భవనాల సముదాయంలో మే 10వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై శనివారం జూనియర్ సివిల్ న్యాయాధికారి పీ శాంతి పోలీసు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా పోలీసులు చొరవ చూపాలన్నారు. అర్జీదారులు, కక్షిదారులతో చర్చలు జరిపి రాజీ మార్గంలో కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని న్యాయాధికారి శాంతి సూచించారు. కార్యక్రమంలో ఎస్సై మాల్యాద్రి, యద్దనపూడి ఏఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని వినియోగించుకోవాలి

బల్లికురవ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : వేసవి ఎండల బారిన పడకుండా బల్లికురవ గ్రామ పంచాయతీ వారు ఏర్పాటు చేసిన తాగు నీటి చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియెగం చేసుకోవాలని ఎంపీపీ బీశ్రీలక్ష్మి కోరారు. శనివారం బల్లికురవ నాలుగు రోడ్ల జంక్షన్‌లో గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీపీ, ఎంపీడీవో కుసుమకుమారి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల మేరకు చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పందిరి అంజిబాబు, ఈవోపీఆర్డీ సుమతి, గ్రామ టీడీపీ నేతలు గొట్టిపాటి లక్ష్మయ్య, పావులూరి ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



మండల కేంద్రంలో తాగు నీటి చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో బత్తిన సింగయ్య

విద్యార్థుల నమోదుకు కృషి చేయాలి

అద్దంకిటౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ, ఉపాధ్యాయులు, ఇతర శాఖల అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేసి 100 శాతం విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో బత్తిన సింగయ్య సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సింగయ్య అధ్యక్షతన 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి క్లస్టర్ హెచ్‌యంలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సీఆర్‌పిలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి, 6వ తరగతికి ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో నమోదయ్యేలా చూడాలన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు 5 సంవత్సరాలు నిండిన పిల్లల వివరాలను సేకరించి సంబంధింత పాఠశాలల హెచ్‌ఎంలకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో బో మ్మనంపాడు జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం సీహెచ్‌వీ శ్రీనివాసమూర్తి, సిడిపివో ఏ.కృష్ణకుమారి పాల్గొన్నారు.

4న నాయీబ్రాహ్మణ వివాహ వేదిక

చీరాల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులో మే 4వ తేదీన జరుగే నాయీబ్రాహ్మణ వివాహ వేదికను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు, డాక్టర్ తాడివలస దేవరాజ్ పేర్కొన్నారు. శనివారం హైమా హాస్పిటల్‌లో సంబంధిత కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వేదికలో సుమారు నాలుగు రాష్ట్రాల నుంచి నాయీ బ్రాహ్మణులు హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో కన్వీనర్ నాదెండ్ల రాఘవ, మధుబాబు, రామారావు పాల్గొన్నారు.

పాల్ హారీస్‌కు నివాళి

అద్దంకిటౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో శనివారం వారి కార్యాలయంలో రోటరీ ఇంటర్ నేషనల్ వ్యవస్థాపకులు పాల్ హారీస్ 157వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లులర్పించారు. 1905లో అ మెరికాలో 4 సభ్యులతో స్థాపించిన రోటరీ వి శ్వ వ్యాప్తంగా 200 దేశాలలో విస్తరించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. ప్రత్యేకించి పోలియో నిర్మూలనలో ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చప్పిడి వీ రయ్య, ట్రెజర్ మలాది శ్రీనివాసరావు, ఏజి షేక్ మహమ్మద్ రఫీ, చిన్ని మురళికృష్ణ, దేవపాలన, చంద్రమౌళి, త్రిమూర్తులు, బాబురావు, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ అదనపు పోస్టును తొలగించవద్దు

మార్టూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : తమ గ్రామంలో ఉన్న ఉర్దూ అదనపు పోస్టును తొలగించవద్దని మండలంలోని ద్రోణాదుల గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీలు శనివారం మార్టూరులో ఎంఈవో వస్రాంనాయక్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ గ్రామంలో యంపిపి ఎస్(పిఎస్) లో ఉర్దూ పోస్టు అదనపు పోస్టుగా ఉంది. చాలా కాలం నుంచి ఈ పోస్టు ఉన్నది. అందుకు సంబంధించి ఉర్దూ ఉపాధ్యాయుడు ఉన్నారు. అయితే ఉన్నత అధికారులు ఉర్దూ పోస్టును తొలగించారని చెప్పడంతో గ్రామంలోని ముస్లిం మైనారిటీలు తమపిల్లలకు ఉర్దూ ఉపాధ్యాయుడు లేకపోతే ఇబ్బందని, కొనసాగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో బాషా, ఎస్‌కే ముస్తఫా, పెద మౌలాలి పాల్గొన్నారు.

మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఏకగ్రీవం

ఇంకొల్లు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మండల శాఖ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా గంగవరం గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కరి కమలేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఇంకొల్లు శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ప్రధాన కార్యదర్శిగా తగిరస వీరాంజనేయులు, కోశాధికారిగా భవనం హరేరామిరెడ్డితోపాటు 13 మంది సభ్యులుగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఎన్నికల అధికారిగా టి.కృష్ణయ్య, పరిశీలకులుగా షేక్ కమాలుద్దీన్, జిల్లా అధ్యక్షుడు రావుల బాపయ్య, మార్టూరు శాఖ అధ్యక్షుడు రామారావు, శాఖ సభ్యులు పాల్గొన్నారు.

పరస్పరం దాడులపై కేసులు

ఈపూరుపాలెం(చీరాల), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పరస్పరం దాడుల్లో ఇరువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అందిన వివరాల ప్రకారం ఈపూరుపాలెంకు చెందిన అంగడి కీర్తన, కర్రెద్దుల ఏడుకొండలకు పాత కక్షలు ఉన్నాయి. ఈక్రమంలో దాడులకు పాల్పడగా, పోలీసులు రెండు వర్గాలపై కేసులు నమోదు చేశారు.

కోతుల నుంచి కాపాడండి

మార్టూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాజుగారి పాలెంలో గత ఆరునెలలు నుంచి కోతులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఎక్కడ నుంచి వచ్చాయో తెలియదుగాని గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. దానికి వాటికి పిల్లలు కూడా కలగడంతో కోతుల మంద అధికమయింది. వీధులలో ఒంటరిగా మహిళలు, పిల్లలు, వృద్ధులు వెళుతుంటే వారిపై దాడి చేస్తున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఇంటి బయట ఉన్న తిరుపతిరాజు లక్ష్మీకాంతమ్మ అనే వృద్ధురాలిపై కోతులు దాడి చేయడంతో కిందపడి గాయాలయ్యాయి. రాత్రి సమయాలలో ఇంటి వరండాలపైకి ఎక్కడం, పందిళ్లు, రేకులపై ఎగురుతూ పెద్దగా శబ్దాలు చేయడంతో నిద్ర కూడా పట్టడంలేదని ప్రజలు వాపోతున్నారు. కర్ర లేకుండా బయటకు రాలేకపోతున్నామని చెప్తున్నారు. అధికారులు స్పందించాలని, కోతుల బెడద నుంచి మమ్మలను కాపాడాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

రోడ్డు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి

అద్దంకి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : జంక్షన్ పాయింట్‌లలో రోడ్డు దాటేటప్పుడు వాహన చోదకులు అప్రమత్తంగా ఉండాలని సీఐ సుబ్బరాజు అన్నారు. నామ్ రోడ్డులో భవనాసి చెరువు కట్ట వద్ద జంక్షన్ పాయింట్‌ను శనివారం సీఐ పరిశీలించారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాహనచోదకులకు సూచనలు చేశారు. శింగరకొండ వైపు నుంచి నామ్ రోడ్డులోకి వెళ్లే సమయంలో ద్విచక్ర వాహనచోదకులు కచ్చితంగా రెండు వైపులా వాహనాల రాకపోకలను గమనించిన తరువాత మాత్రమే క్రాస్ చేయాలన్నారు.

సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలి

చినగంజాం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి) : సాగును సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా చేయాలని వ్యవసాయాధికారి కే.భాస్కరరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సేంద్రిమ వ్యవసాయ పద్ధతిలో సాగు చేసే పద్దతులపై శనివారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీఎం గద్దె పెదసుబ్బారావు మాట్లాడుతూ గ్రామ సంఘం పరిధిలో ఉన్న రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు చేయాలని, ఇది రైతు సాధికారిక సంస్థ, సెర్ఫ్ ఆధ్వర్యంలో జరగాలని అన్నారు. గ్రామ సంఘం స్థాయిలో ఉన్న రైతులందరూ సేంద్రిమ వ్యవసాయ పద్ధతిలో సాగు చేసే విధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ సంఘం స్థాయిలో లబ్ధిదారులను గుర్తించి వారికి సబ్సిడీలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం మండల పరిధిలో ప్రకృతి వ్యవసాయ ద్వారా కూరగాయాలు, వరి పంటలను పండించే పెదగంజాం గ్రామానికి చెందిన ఎం.యలమందారెడ్డి, చినగంజాం గ్రామానికి చెందిన మేడికొండ ఐజాక్‌లను అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యసాయం ఏంటీ. బారతి, సీసీలు కే.వెంకటస్వామి, శ్రీలక్ష్మి, మాధవి, రైతులు పాల్గొన్నారు.